



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 132 వెల : 4 ఆదివారం 27 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## రాజకీయాల్లోకి కొత్త తరం రావాలి: రాహుల్ గాంధీ




**హైదరాబాద్:** కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ అన్నారు. పాదయాత్ర మొదలుపెట్టక ముందు ఆలోచించానని.. మొదలు పెట్టాక వెనకడుగు వేయలేదని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐసిసిలో జరుగుతున్న భారత్ సమ్మిట్‌లో సాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర మొదలుపెట్టాక చాలా మంది తనతో కలిసి నడవటం మొదలుపెట్టారని తెలియజేశారు.పాదయాత్రలో జనం సమస్యలు వినటం నేర్చుకున్నానని అన్నారు. తాను భారత్ సమ్మిట్‌లో శుక్రవారమే పాల్గొనాల్సింది కానీ.. కశ్మీర్‌కి వెళ్లడం వల్ల రాలేకపోయానని తెలిపారు. గత పది సంవత్సరాలలో ప్రపంచ రాజకీయాలు చాలా మారిపోయాయని అన్నారు. ఆధునిక సమాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందని.. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కుప్వారాలో భారీగా ఆయుధాలు స్వాధీనం

☛ఉగ్రవాదులకు సహకరిస్తున్న ఇద్దరి అరెస్ట్



**శ్రీనగర్,ఏప్రిల్26:** కాశ్మీర్‌ను జల్లెడ్ పడుతున్న భద్రతాబలగాలకు భారీగా ఆయుధ డంప్ లభించింది. మరోవైపు కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దర్ని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేశాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే, వారి పేర్లు, ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి తర్వాత ముష్కరులను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతాదళాలు గుర్తించి.. ధ్వంసం చేసినట్లు- అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారి స్థావరాల నుంచి భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు- వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు.. ఉత్తర కశ్మీర్ జిల్లాలోని సెదోరి నాలా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు సోదాలు నిర్వహించాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే లక్ష్యంతో ముష్కరులు కుట్రపన్నుతున్నారని సమాచారం వచ్చిందని.. ఈ సమయంలో సైన్యం వారి స్థావరాలను ధ్వంసం చేయడం ఉగ్రవేటలో మరో ముందడుగని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో భారత ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపుతోంది. నాటి నుంచి భద్రతా దళాలు వారి ఆచూకీ కోసం రాష్ట్రం అంతటా జల్లెడపడుతున్నారు.



## ఎయిమ్స్ తరహాలో కెజిహెచ్ అభివృద్ధి

- అంబేడ్కర్ అలుమ్ని భవనం ప్రారంభించిన చంద్రబాబు

**విశాఖపట్నం,ఏప్రిల్26 :** ఢిల్లీ ఎయిమ్స్ మాదిరిగా విశాఖ కేజీహెచ్‌ను తయారు చేయడానికి కృషి చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ భవనాన్ని ఈస్ట్, వెస్ట్ బ్లాకులుగా విభజించి నిర్మాణ పనులు పూర్తి చేశారు. టెక్నాలజీ,

వివరాలు 2లో

## హైదరాబాద్ విడిచి వెళ్లండి

- పాక్ పౌరులకు పోలీసుల నోటీసులు



**హైదరాబాద్,ఏప్రిల్26:** ఆదివారంలోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లిపోవాలని ... హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటు-న్నట్లు- గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

## మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీలు

- రాష్ట్ర మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడి



## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

- 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు
- ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్



**హైదరాబాద్,ఏప్రిల్ 26 :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్

వివరాలు 2లో



## తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్26 :**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిలు నకిలీ వీడియోలను విడుదల చేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలంటూ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. దీంతో గతేడాది మే 25న వారిద్దరిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

వివరాలు 2లో

## శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా..?

- మదర్సాలో పిల్లల దాడిపై చర్యలేవీ
- డిజిపిని కలిసి చర్చించిన ఎంపి రఘునందన్



**హైదరాబాద్,ఏప్రిల్26:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో శివాలయం ధ్వంసం చేసినా పోలీసులు సకాలంలో స్పందించలేదని మెదక్ ఎంపీ రఘునందన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డితో ఘునందన్ రావు భేటీ-అయ్యారు. ఘటన మధ్యాహ్నం జరిగితే రాత్రి దాకా పోలీసులు రాలేదు.. కేవలం హిందువుల మీద 4 ఎఫ్ఐఆర్లు పెట్టారు.. నాలుగు పేర్లు రాసి ఆదర్స్ అని రాసి బీజేపీ, హిందూ కార్యకర్తలను ఇష్టం వచ్చినట్టు- అరెస్ట్ చేస్తున్నారు.. పక్కన ఉన్న మదర్సాలోని పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పజెప్పారు.. ఇప్పటికే 19 మంది జైలుకు పోయారు.. ఇంకా అరెస్ట్ చేస్తూనే ఉన్నారు.. సీసీ కెమెరాలు బాగున్నాయి.. కమాండ్ కంట్రోల్ ఉందని పోలీసులు.. రాత్రి దాకా ఎందుకు స్పందించ లేదు అని డీజీపిని బీజేపీ ఎంపీ రఘున oదన్ రావు ప్రశ్నించారు. అయితే, అక్కడ మదర్సలో ఉన్న పిల్లలు ఈ దేశం పిల్లలు అని మీ ఎస్పీ చెప్పగలరా అని ఎంపీ రఘునందన్ రావు అడిగారు. టోపీ పెట్టుకుంటే

వివరాలు 2లో

## కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

- మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది
- కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్26 :** ప్రపం చంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎయిమ్స్ తరహాలో కెజిహెచ్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. కేజీహెచ్‌లో రూ.60 కోట్లతో లెవల్-2 క్యాన్సర్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కేజీహెచ్‌ను సికెల్ సెల్ అనీమియా కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, దానిని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తయారు చేయాలన్నదే తన కోరికని చెప్పారు.ఆంధ్ర మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమన్వయంతో విశాఖలో నిర్మించిన అంబేద్కర్ శతాబ్ది అలుమ్ని భవనాన్ని చంద్రబాబు ప్రారంభించారు. రూ.50 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టారు.ఆయన మాట్లాడుతూ ఫుడ్‌ను మెడిసిన్‌గా, కిచెన్‌ను ఫార్మసీగా భావించాలని అన్నారు. రాబోయే పదేళ్లలో మనం ఎలా ఉండాలో ఇప్పుడే ఆలోచించాలన్నారు. ఈస్ట్‌బ్లాక్‌లో గ్రౌండ్ ఎ÷-లోర్‌తో సహా నాలుగు అంతస్తులు ఉన్నాయి. ఏఎంసీలో చదువుకుని ఉన్నతస్థాయిలో స్థిరపడిన వారి చిత్రపటాలు, వారు సాధించిన ప్రగతి.. తదితర అంశాలు వివరించేలా ఓ అంతస్తులో స్టాల్స్ ఏర్పాటు-చేస్తున్నారు. మరో అంతస్తులో గ్రంథాలయాన్ని అందుబాటు-లోకి తీసుకొస్తున్నారు. ఇంకో అంతస్తును విద్యా సంబంధిత కార్యకలాపాలకు వినియోగించనున్నారు. ఇదే బ్లాకులో కేఫిటేరియా రానుంది. వెస్ట్‌బ్లాక్‌లో 600 మంది సామర్థ్యంతో కూడిన అత్యాధునిక సమావేశ మందిరం ఏర్పాటు- చేశారు.

# మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీలు

**- రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ వెల్లడి**




**ముంబై,ఏప్రిల్26:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు వారి స్వదేశానికి వెళ్లిపోవాలని భారత ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ఆ దిశగా చర్యలు చేపడుతున్నాయి. అయితే, మహారాష్ట్రలో 5వేల మంది పాకిస్థానీయులు ఉన్నారని, ఇందులో వెయ్యి మంది స్వల్పకాలిక వీసాలు కలిగి ఉన్నారని ఆ రాష్ట్రమంత్రి యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం విడిచి వెళ్లాలని వారికి సూచించామన్నారు.రాష్ట్రంలో దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు 4వేల మంది ఉంటారు. సార్క్ వీసా కింద మరో వెయ్యి మంది ఉన్నారు. వీరిలో సినిమాలు, వైద్యం, జర్నలిజం, వ్యక్తిగత పనులపై రాష్ట్రానికి వచ్చారని మంత్రి యోగేశ్ కదమ్ వెల్లడించారు. పాక్ జాతీయుల్లో కొందరు ఎనిమిది నుంచి పదేళ్లుగా భారత్‌లోనే ఉంటు-న్నారని అన్నారు. కొందరు వివాహం చేసుకోగా.. మరికొందరు పాకిస్థాన్ పాస్‌పోర్టును సరెండర్ చేసి భారత పౌరసత్వం (ఒశ -ష÷ుతూ) కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. స్వల్పకాలిక వీసాలపై వచ్చిన వారు ఏప్రిల్ 27లోగా వెళ్లిపోవాలని సూచించామని యోగేశ్ కదమ్ పేర్కొన్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి మాత్రం అదనంగా మరో రెండు రోజులు గడువు ఉంటు-ందన్నారు. ఇదిలాఉంటే, పహల్గాంలో ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉందని పేర్కొన్న భారత్.. మన దేశంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అట్టారీ-వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు- ప్రకటించింది.

# తీన్మార్ మల్లన్నకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

అయితే, తాజాగా ఈ కేసును కొట్టేయాలని కోరుతూ కెటిఆర్, జగదీశ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణ చేపట్టగా.. వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి కెటిఆర్, జగదీశ్ రెడ్డిలు వ్యాఖ్యలు చేయలేదని.. రాజకీయ కక్షసాధింపులో భాగంగా కేసు నమోదు చేశారని..కాబట్టి ఈ కేసును కొట్టివేయాలని పిటిషనర్ల తరఫున న్యాయ వాది వాదనలు వినిపించారు. దీంతో పోలీసులు, తీన్మార్ మల్లన్నకు కోర్టు నోటీ-సులు జారీ చేసిందది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని వారిని ఆదేశించింది. తదుపరి విచారణ జూన్ 13కు హైకోర్టు వాయిదా వేసింది.

# నోయిడా వస్త్ర పరిశ్రమలో పేలుడు

**న్యూఢిల్లీ,ఏప్రిల్26 :** నోయిడాలోని సెక్టార్ 63లోని వస్త్ర కర్మాగారంలో శనివారం బాయిలర్ పేలి కనీసం 20 మంది కార్మికులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స కోసం నోయిడాలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించినట్లు- కూడా వారు తెలిపారు. సెక్టార్ 63 పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ అవదేశ్ పిటిఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ 'సెక్టార్63, బ్లాక్ సి 122లోని ఓ వస్త్ర కర్మాగారంలోని స్టీమ్ బాయిలర్‌లో శనివారం ఉదయం పేలుడు సంభవించింది, దీని

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్ గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలం గాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీ ర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తు లం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి

# శివాలయం ధ్వంసం చేస్తే స్పందించరా..?

(మొదటి పేజీ తరువాయి)

మనోడు అని కాపాడుతున్నారు.. అక్కడ మదర్సలో ఉండే 12 ఏండ్లలోపు పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు..నేర్పుతున్నారని ప్రశ్నించారు. అక్కడ విగ్రహం పగిలిన తర్వాత మదర్స పిల్లలు లోపలికి పోయి వచ్చిన వీడియోలు ఎందుకు బయటకు రావు అని మండిపడ్డారు. రామాలయం జాగాలో మదర్స ఎట్లా వచ్చింది కలెక్టర్.. ఆ మదర్సలో ఉన్నోళు ఏ దేశం వాళ్ళో చెప్పండి అని డిమాండ్ చేశారు. శివనగర్, సదాశివ పేటలో ఉన్నట్టు వంటి మదర్సలో ఉన్నోళ్లు ఏ దేశం వాళ్ళు అని అడిగారు. దీంతో పాటు- రాష్ట్రంలో ఉన్న ప్రతీ మదర్సలోని వారందరూ ఏ రాష్ట్రం, ఏ దేశం వాళ్ళు.. వారికి ఏం నేర్పిస్తున్నారో సీఎస్, డీజీపీ చూడాలన్నారు. ఇక, ముత్యాలమ్మ దేవాలయం సంఘటన తర్వాత మీ ఇం-టె-లిజెన్స్ ఎందుకు వైఫల్యం చెందింది.. అక్కడ ఏం జరిగిందని గుమిగూడిన అందరి నీ రిమాండ్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం తెలంగాణతో పాటు- హైదరాబాద్ లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్, రోహింగ్యాలను వెళ్లగొట్టకపోతే భాగ్య నగరం మండుతుందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. హైదరాబాద్ లో 70 వేల మంది రోహింగ్యాలు ఉన్నారని అంటున్నారు.. ఇంతకీ ఏం జరుగుతున్నాదని ప్రశ్నించారు. గతంలో డీజీపీ ఆఫీసు మీద బురఖాలో వచ్చి దాడి చేసిన ఘటనను మర్చిపోవద్దని గుర్తు చేశారు. అహింసో పరమో ధర్మో అనేది మా నినాదం కానీ మమ్మల్ని ఇబ్బంది పెడితే హింస ఉంటది అని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

# పోస్టర్ల తొలగింపు సాధారణ ప్రక్రియ: రంగనాథ్

**హైదరాబాద్,ఏప్రిల్26 :** ఆదివారం వరంగల్ లో బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ఆ సభకు సంబంధించిన పోస్టర్లను హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో పోస్టర్లను హైడ్రా సిబ్బంది కొంతమంది తొలగించారు. బిఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్లను తొలగిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైదరాబాద్‌లో పోస్టర్ల తొలగింపు సాధారణంగా జరిగే పక్రియలో భాగమేనన్నారు. పోస్టర్ల తొలగింపు ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేస్తామని ఆయన చెప్పారు.

# మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

- **భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి**
- **మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు**

**హైదరాబాద్,ఏప్రిల్26:** తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు- 14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ- ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాలేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కూక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

# సింధూ జలాల నిలిపివేత నిర్ణయం

- **పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం**
- **తాజా పరిస్థితులపై మీమ్స్**



**న్యూఢిల్లీ,ఏప్రిల్26 :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడువు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

(మొదటి పేజీ తరువాయి)

మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమిషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్‌బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ ఇచ్చిన రిపోర్ట్‌పై కేటీ-ఆర్‌కు అవగాహన లేదని, ఆయన మాట్లాడకపోవడం చాలా మంచిదని అన్నారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తే విఫలం అవుతుందని రిటైర్డ్ ఇంజనీర్ అధికారులే చెప్పారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.కాళేశ్వరం కథ త్వరలోనే అందరికీ తెలుస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ొండ్డి వ్యాఖ్యానించారు. రీడిజైనింగ్ పేరుతో కాళేశ్వరం చేపట్టి మోసం చేశారన్నారు. 'తెలివున్న వారెవరైె నా కాళేశ్వరం చేపడతారా? మేడిగడ్డ కుంగిపోవడం చిన్న విషయం అన్నట్లుగా మాట్లాడారు. మేడి గడ్డ, సుందిళ్ల పనికిరావని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. వాటిలో నీళ్లు నింపితే ఈపాటికే మొత్తం కొట్టు కుపోయేది. ప్రాజెక్టు నిర్మాణానికి తుమ్మిడిహట్టి సరైన ప్రాంతమని ఇంజినీర్లు చెప్పారు. తుమ్మిడిహట్టి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని పక్కన పెట్టారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

- **నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం**


**నాగర్ కర్నూలు,ఏప్రిల్26 :** తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం లో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్-ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ-నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ- స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలి యన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ- డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు.

# బాణాసంచా పేలి నలుగురు మృతి

**చెన్నై,ఏప్రిల్26:** తమిళనాడు కంజనాయక్‌పట్టి గ్రామంలో శుక్రవారం ఒక ఆలయం సమీపంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలిన ఘటనలో ఇద్దరు బాలురు సహా నలుగురు మృతి చెందనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటు-ంబాలకు రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ద్విచక్ర వాహనంలో ద్రౌపది అమ్మన్ గుడికి ఓ వేడుక సందర్భంగా గన్నీ బ్యాగులో టపాసుల బండల్స్ తీసుకెళుతుండగా శుక్రవారం రాత్రి 8.50కి అంటు-కుని

## బెయిల్ పై బయటికి వచ్చి మరొకరి పై దాడి చేసి గాయపరచిన నిందితుడు

### - మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో ఘటనపై ఫిర్యాదు చేసిన బాధితుడు.



మిర్యాలగూడ 26 ఏప్రిల్,( న్యూస్ : 9 )వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం పరిధిలో గల కొత్తగూడెం గ్రామానికి చెందిన మద్దెల సతీష్ వేధింపులు తాళలేక ఒక యువతి ఇటీవల కాలంలో ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. దానికి బాధితునిగా కుటుంబ సభ్యులు సతీష్ అనే వ్యక్తిపై మిర్యాలగూడ పట్టణం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అతనిని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేయడం జరిగింది. మృతురాలైన బాధితురాలు పెళ్లయిన బాధితుడు సతీష్ కంటే దాదాపుగా 20 నుండి 22 సంవత్సరాల చిన్న వయసు కావడం విశేషం.అందులో భాగంగా కేసు నమోదులో జైలుకి వెళ్ళి ఇటీవలి కాలంలో బెయిల్ మీద బయటకు వచ్చిన నిందితుడు సతీష్ అటువంటి తప్పులు పదే పదే చేస్తుండటంతో విసిగిపోయిన తన భార్యతో గొడవపడి మనస్పర్ధాలతో అతనికి దూరంగా ఉంటున్న భార్య శృతి వద్దకు వెళ్లి వేధించడంతోపాటుగా అనేక సార్లు శృతి విధులు నిర్వర్తిస్తున్న ప్రదేశానికి వెళ్లి ఆఫీసు ప్రాంగణంలో నానా రచ్చ చేస్తూ చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని శనివారం అనగా 26న,శృతి విధులు నిర్వర్తించే ఆఫీసు దగ్గర నుండి శృతి తమ్ముడైన లక్ష్మణ్ కి జరిగిన సంఘటనను తెలియజేయగా అతను శృతి పనిచేసే వద్దకు వెళ్లి మా అక్కను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నావని అలాగే పని చేస్తున్న ప్రదేశంలో గొడవ వద్దు వెళ్లిపొమ్మనగా సతీష్ వెళ్లకపోగా ఆవేశంతో తీవ్ర పదజాలంతో దుర్భాషలాడుతూ శృతి యొక్క తమ్ముడైన లక్ష్మణ్ పై పిడి గుద్దులతో దాడి చేశాడం జరిగిందని ఈ దాడిలో తనకు తీవ్రమైన గాయాలయ్యాయని అందులో భాగంగా తన భుజం ఎముకకి బలమైన గాయం అయినట్టు సమాచారం ఇస్తూ సతీష్ అనే వ్యక్తితో తనకు ప్రాణహాని ఉన్నదని కావున నాకు తగు రక్షణ కల్పించాలని పోలీస్ సిబ్బందికి విజ్ఞప్తి చేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది.

## భారత్ లో మత కలహాలు సృష్టించే ఉగ్రవాద మూకలకు ఇవే మా తీవ్రమైన హెచ్చరికలు

### - మిర్యాలగూడలో స్థానిక శాసనసభ్యులు ఉగ్ర మూకల చేతుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో భారీ ర్యాలీతో సంతాపం....



**మిర్యాలగూడ 26 ఏప్రిల్,( న్యూస్ : 9 )**
జమ్ము కాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసనగా మృతి చెందిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని ఎంపీడీవో కార్యాలయం నుండి అమరవీరుల స్థూపం వరకు భారీగా కొవ్వొత్తులతో ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటుగా మిర్యాలగూడ సబ్ -కలెక్టర్ అమిత్ నారాయణ్ మాలంపాటి,డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు,మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబు,మున్సిపల్ కమిషనర్ తోపాటుగా హిందూ -ముస్లిం సోదరులు,సిక్కు-క్రైస్తవ సోదరులు,మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు,ప్రభుత్వ అధికారులు,పలు ఉద్యమ సంఘాలు,వివిధ కుల సంఘాల నాయకులు,స్వచ్ఛంధ సంస్థలు,లయన్స్ క్లబ్ సభ్యులతో పాటుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు,వాసవి క్లబ్ సభ్యులు, వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ,ప్రయివేట్ ఉద్యోగ సంఘాలు,వ్యాపారస్థులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కుల,మత,పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ జమ్ము - కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఈరోజు ఒక్క పిలుపుతో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని అంశాలను పక్కనపెట్టి స్వచ్ఛంగా ఈ కార్యక్రమంలో పాల్గొని భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా మతాలు,ఆచారాలు,సంస్కృతిలో భిన్నత్వం కనిపించినా మేమంతా ఒక్కటేనని సోదర భావంతో ఏకత్వం కనిపించిందని అది ఒక భారత్ కే సొంతమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం జరిగింది.మిర్యాలగూడ నుంచి మతాల పేరుతో అమాయక ప్రజల మధ్య అల్లర్లు రేపుతున్న ఉగ్రవాద మూకలకు కొన్ని తీవ్రమైన హెచ్చరికలు పంపామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే విధంగా మన దేశానికి,మన రాష్టానికి,మన మిర్యాలగూడ నియోజకవర్గానికి భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా అందరం ఇలాగే ఏకమై కదిలి ముందుకు రావాలని తద్వారా శాంతి నెలకొల్పాలని అన్నారు.

# ఇక సెలవు... ఇదే నా చివరి మనుగడ.....

### - నక్కలకు ప్రధానమైన ఆహారం రేల కాయలు
### - సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే ఏప్రిల్ - మే మాసంలో పుష్పాలతో వికసించే ఆయుర్వేద ఔషధ వృక్షం...

ప్రమాదకర కాలుష్య ఉద్గారాలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక ముఖ్యమైన సదస్సులు మరియు ఒప్పందాలు జరిగాయి.వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల చట్ర సదస్సు (యు.యన్.ఎఫ్.సి.సి.సి) యొక్క పార్టీల సమావేశం (కాప్)ఇది అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ వేదికగా చెప్పవచ్చు. ఇది ప్రతి సంవత్సరం లేదా కొన్ని సందర్భాల్లో సంవత్సరానికి రెండుసార్లు చొప్పున ప్రపంచ దేశాల అధినేతలు,ప్రతినిధులు, శాస్త్రవేత్తలు మరియు పర్యావరణవేత్తలు కలిసి వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి చర్యలతో పాటుగా అనేక అంచనాలతో ఒప్పందాలపై చర్చిస్తారు.కాప్ సమావేశాలలో తీసుకున్న కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు క్యోటో ప్రోటోకాల్ -1997 ఇది పారిశ్రామికాభివృద్ధి చెందిన దేశాలకు గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉండే లక్ష్యాలను నిర్దేశించిన మొదటి ముఖ్యమైన అంతర్జాతీయ ఒప్పందంగా చెప్పవచ్చు.ఇది 2005వ,సంవత్సరంలో అమల్లోకి వచ్చింది.పారిస్ ఒప్పందం 2015 ఇది గ్లోబల్ వార్మింగ్‌ను పారిశ్రామిక పూర్వ స్థాయిల కన్నా 2 డిగ్రీల సెల్సియస్ కంటే బాగా తక్కువగా ఉంచాలని అలాగే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయడానికి ప్రయత్నించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి దేశం తమ ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలను నేషనల్లీ డిటర్మైన్డ్ కాంట్రిబ్యూషన్స్ ఆధారంగా స్వచ్ఛందంగా నిర్ణయించుకుంటుంది అలాగే క్రమం తప్పకుండా వాటిని సమీక్షిస్తుంది.రియో ఎర్త్ సమ్మిట్ -1992 బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో జరిగిన ఈ సదస్సులో వాతావరణ మార్పులతో సహా అనేక పర్యావరణ సమస్యలపై ప్రపంచ దేశాలు చర్చించాయి.ఇక్కడే యు.ఎన్.ఎఫ్.సి.సి ఏర్పాటుకు పునాది పడింది.మాంట్రియల్ ప్రోటోకాల్-1987 ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాల(సి.ఎఫ్.సి వంటివి)ఉత్పత్తిని మరియు వినియోగాన్ని దశలవారీగా తొలగించడానికి ఈ ఒప్పందం రూపొందించబడింది.ఇది వాతావరణ మార్పులకు కూడా పరోక్షంగా సహాయపడుతుందని కొన్ని ఓజోన్ క్షీణత కలిగించే పదార్థాలు శక్తివంతమైన గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించడానికి ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలతో పాటుగా చెందుతున్న అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

పారిస్ ఒప్పందం-2015 గ్లోబల్ వార్మింగ్‌ను 2 డిగ్రీల సెల్సియస్ కంటే బాగా తక్కువగా ఉంచాలని అలాగే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయడానికి ప్రయత్నించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి,బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గించడం లేదా పూర్తిగా నిలిపివేయడం చాలా అవసరమని తీసుకున్న నిర్ణయానికి దానికి భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా దామచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామం వద్ద కృష్ణా నది పరివాహక ప్రాంతంలో 4,000 మెగా వాట్ల సామర్థ్యంతో మొత్తం ఐదు ప్లాంట్లను ఒక్కొక్క ప్లాంటు ఎనిమిది వందల మెగావాట్ల చొప్పున నిర్మించి ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తిని రెండు యూనిట్ల ద్వారా ప్రారంభించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ప్రాంతం రామగుండం కాగా రెండవ









స్థానంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెంటచింతల 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ ప్రాంతం నమోదు కావడం ఒక విశేషం.ప్రస్తుతం ఈ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల అదనంగా 5 డిగ్రీలు నమోదుతో తెలంగాణలోనే ఈ ప్రాంతం అత్యధిక ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలతో ప్రథమ స్థానంలో నిలబడడం మరో విశేషం.ఒక పక్క ప్రపంచ దేశాలు మొత్తం బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా గ్రీన్ ఎనర్జీ ఆధారిత విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంటే ప్రపంచ దేశాలు బహిష్కరించిన పాత టెక్నాలజీతో తెలంగాణ రాష్ట్రము పర్యావరణాన్ని దెబ్బతీస్తూ ముందుకు పోవడం ఒక ఘోరమైన తప్పిదంగా చెప్పవచ్చు.ప్రతి దేశం తమ జాతీయ పరిస్థితులు మరియు అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా బొగ్గును దశలవారీగా తొలగించడానికి తమ స్వంత విధానాలు మరియు వ్యూహాలను రూపొందించుకుంటుంది.

భారతదేశంలో కూడా,పాత మరియు కాలుష్యకారక థర్మల్ పవర్ ప్లాంట్లను ఉపసంహరించుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నారు, అయితే దీనికి ప్రత్యేకమైన అంతర్జాతీయ ఒప్పందాలేమి లేవు ఇది దేశీయ విధానాలు మరియు పర్యావరణ లక్ష్యాల ద్వారా నడపబడుతోంది. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రంలో అందుకు భిన్నంగా చర్యలు ఉండటం బాధాకరమైన విషయంగా చెప్పవచ్చు.ఇక్కడ సుమారుగా రిజర్వుడు ఫారెస్ట్ భూమి 2,092 ఎకరాలు,సిమెంట్ ఫ్యాక్టరీల మైనింగ్ కార్యకలాపాలకు మరో 460 ఎకరాలను విధ్వంసం చేయడం జరిగింది.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల నష్టపోయిన అడవిని తిరిగి పునరుద్ధరించడానికి 100 కోట్ల రూపాయల మూలధనం నిధులతో వృక్షాలను పునరుద్ధరిస్తామని స్థానిక ప్రజలకు మరియు పర్యావరణ శాఖకు హామీ ఇచ్చి ప్రజాభిప్రాయ సేకరణ అనుమతి పొందడం జరిగింది.కానీ కర్మాగారం పూర్తయి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఒక్క మొక్క పెట్టింది లేదు ఒక్క వృక్షాన్ని అభివృద్ధి చేసింది లేదు.తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ సమాచారం ప్రకారం తెలంగాణలో 66 లక్షల ఎకరాల అటవీ ప్రాంతం ఉందని ఇది రాష్ట్ర మొత్తం భూభాగంలో 24%.గా చెప్పవచ్చు. అయితే భారత ప్రభుత్వ అటవీ సర్వే (ఐ.ఎస్.ఎఫ్.ఆర్) 2023 నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 21,179 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉందని ఇది రాష్ట్ర మొత్తం భూభాగంలో 18.8%.గా నమోదు చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ నివేదికల ప్రకారం 24%గాను,కేంద్ర ప్రభుత్వ అటవీశాఖ ప్రకారం(ముళ్ల పొదలు మినహాయించి)18.8% గాను 2023 ఫారెస్ట్ శాఖ నివేదికలు తెలియజేస్తున్నాయి.భారతదేశం మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో కనీసం మూడింట ఒక వంతు(33%)అటవీ లేదా వృక్షాలతో పచ్చదనం ఉండాలని జాతీయ అటవీ విధానం1988లో ఈ అంశాలను స్పష్టతతో కూడిన నిర్ణయాలను నిర్ణయించారు.ఈ విధానం దేశంలోని అటవీ సంపదను పరిరక్షించడం, అభివృద్ధి చేయడం మరియు స్థిరంగా నిర్వహించడం లక్ష్యంగా రూపొందించబడింది.పర్యావరణ స్థిరత్వం మరియు దేశంలోని ప్రజల సామాజిక-ఆర్థిక అవసరాలను తీర్చడంలో అడవుల యొక్క ముఖ్యమైన కీలకమైన పాత్రను ఈ విధానం గుర్తించింది.దీనికి అనుగుణంగా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఆ దిశగా విధ్వంసానికి గురైన పచ్చదనాన్ని పెంపొందించుట కొరకు హరితహారం పేరిట ప్రణాళికలు రూపొందించి ఆ దిశగా కొంత మెరుగైన ఫలితాలను సాధించుట కొరకు ప్రయత్నాలు చేయడంలో సఫలమైనప్పటికీ కొన్ని కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి పేరిట పరిశ్రమలకు,మైనింగ్ లకు రిజర్వు ఫారెస్ట్ భూములను దారాదత్తం చేయడం మూలంగా ఆ ప్రాంతంలో అడవి పూర్తిగా నాశనమై బయోడైవర్సిటీకి ముప్పు ఏర్పడింది. అందులో భాగంగానే నల్లగొండ జిల్లాలోని కృష్ణా నది పరిహారక ప్రాంతంలో సుమారుగా 10 సిమెంటు కర్మాగారాల తోపాటుగా మరికొన్ని ఇతర చిన్న పరిశ్రమలు (ముగ్గు మిల్లులు) నెలకొల్పడం జరిగింది.ఈ పరిశ్రమలు చిన్న పరిశ్రమల జాబితాలోకి చేర్చడం మూలంగా పరిశ్రమలు నెలకొల్పట కొరకు స్థానిక గ్రామాల ప్రజల నుండి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి అనుమతి పొందాలనే నిబంధనలు లేకపోవడం మూలంగా అలాగే ఇక్కడ లైన్ స్టోర్( సున్నపురాయి ) విచ్చలవిడిగా యదేచ్ఛగా పగలు,రాత్రి అని తేడా లేకుండా ముగ్గు మిల్లులను నడపటం మూలంగా వాటి ద్వారా ఎదజల్లే బూడిద,దుమ్ము,ధూళి వల్ల ప్రజల ఆరోగ్యాలు,వన్యప్రాణుల పశుగ్రాసం,సాధు జంతువుల పశుగ్రాసు,పచ్చని అటవీ సంపద చిన్నా భిన్నం అవుతుంది.ఈ ముగ్గు మిల్లులను సిమెంటు కర్మాగార యాజమాన్యం ప్రోత్సహించడం మూలంగా స్థానికుల నుండి కాలుష్య సమస్యలపై సామాజికవేత్తలు ఎవరైనా ప్రతిఘటించినప్పుడు వీరు వారికి మద్దతుగా నిలబడుతూ తృటిలోనే సమస్యను తుడిచి వేస్తూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ... దీనికి తోడు స్థానికంగా ఉండే కొందరు దళారులు వారిచ్చే సందాలకు చెంచా గిరితో గులాం గిరి చేస్తూ వారికి వత్తాసు పలకడంతో స్థానికంగా ఎటువంటి ఆటంకాలు లేకుండా కొమ్ము కాయడంతో అటువైపు తిరిగి చూడని ఉమ్మడి నల్లగొండ జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులు. సామాజిక స్పృహ ఉన్న ఒకరో ఇద్దరో ఈ సమస్యలపై ప్రతిఘటిస్తే వారిని స్థానికంగా ఉండే అనేక పద్ధతులలో వారిని అణచివేస్తూ... వారిని ఆర్థికంగా దెబ్బతీస్తూ... కొందరు చెంచా గాళ్ళని పురమాయించి నోరు మూపియటం జరుగుతుంది.నేను మాత్రమే బాగుండాలి సమాజం, పర్యావరణం ఏమైపోయినా నాకేం పర్వాలేదని స్వార్థంగా ఆలోచించే కార్పొరేట్ శక్తుల మూలంగా ఇప్పుడు సంభవిస్తున్న అనేక ప్రకృతి వైపరీత్యాలకు ప్రధాన కారకులుగా చెప్పవచ్చు.భవిష్యత్తు తరాలను కూడా ఆలోచించి పరిరక్షించుకుంటూ... దేశ జాతి అభివృద్ధి... పర్యావరణంను సమతుల్యం చేసుకుంటూ భవిష్యత్తు ఉంటుంది లేకపోతే మిగిలేది అంధకారమే...!

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కేరళ అంటే మున్నార్, తెక్కడినే కాదు.. కల్పెట్టా కూడా మస్తుగుంటది..! ఒక్కసారి పోతే మర్చిపోలేరు



చల్లగా, ప్రశాంతంగా ఉండే ప్రదేశం కోసం చూస్తున్నారా..? కేరళ లోని వయనాడ్ జిల్లా కల్పెట్టా అనే ప్రదేశం మీకు బాగా నచ్చుతుంది. ప్రకృతి అందాలతో నిండి ఉన్న ఈ హిల్ స్టేషన్ టూరిస్టు లకు కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ ప్లేస్ గురించి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.మీలో ఎవరైనా వెకేషన్ ప్లాన్ చేస్తూ చల్లగా, ప్రశాంతంగా ఉండే ప్రదేశం కోసం వెతుకుతున్నారా..? మీకోసం ఇవాళ నేను మంచి ప్లేస్ ని తీసుకొచ్చాను. ఆ ప్లేస్ కేరళలో ఉంది. కేరళ అనగానే చాలా మందికి మొదటగా గుర్తొచ్చేది మున్నార్ లేదా తెక్కడి వంటి ప్రదేశాలు. అవి నిజంగా ప్రసిద్ధమైన పర్యాటక ప్రదేశాలు. కానీ కేరళలో ఇంకా చాలా కొత్త, ప్రత్యేకమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిలో కల్పెట్టా ఒకటి.మనలో చాలా మంది ఇప్పటి వరకు కల్పెట్టా గురించి వినకపోవచ్చు. కానీ ఇది మనసులు మనసు దోచేసే ప్రదేశం. ఎత్తైన కొండలు, పచ్చటి అడవులతో కలిసిపోయి ఇది ఒక అందమైన విజువల్ అందిస్తుంది.కల్పెట్టా అనే ప్రదేశం కేరళలోని వయనాడ్ జిల్లాలో ఉంది. చుట్టూ పచ్చని చెట్లు, ప్రకృతి అందాలు విస్తరించి ఉంటాయి. అక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరికీ ఇది ఒక మంచి అనుభవంగా మిగిలిపోతుంది. ఇది చాలా ప్రశాంతమైన వాతావరణం కలిగిన ప్రదేశం.ఇది సముద్ర మట్టానికి దాదాపు 780 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పశ్చిమ కనుమల మధ్య ఉండటే ఈ ప్రదేశంలో వాతావరణం ఎప్పుడూ చల్లగానే ఉంటుంది. వేసవికాలంలో కూడా ఇక్కడ చల్లదనం తగ్గదు. అందుకే సంవత్సరం పొడవునా ఇది సందర్శించడానికి సరైన ప్రదేశం.కల్పెట్టా చుట్టు ఉన్న మెప్పాడి అనే ప్రాంతంలో విస్తారమైన టీ తోటలు ఉన్నాయి. పచ్చగా విస్తరించిన వీటి మధ్య నడవడం ఒక చక్కటి అనుభూతిని ఇస్తుంది. వీటి మధ్యలో ఉన్న మార్గాల్లో నడవడం, ఫోటోలు తీయడం ప్రతి పర్యాటకుడికీ ఇష్టంగా ఉంటుంది.కల్పెట్టా నుండి 15 కిలోమీటర్ల దూరంలో ఒక అందమైన సరస్సు ఉంది. అక్కడ పడవలో ప్రయాణం చేస్తూ పక్షుల్ని చూడడం చాలా ఆనందంగా ఉంటుంది. ఇది పర్యాటకులు ఎక్కువగా వెళ్లే ప్రదేశంగా గుర్తింపు పొందింది. సహజంగా ఉండే ఈ సరస్సు దగ్గర ఎక్కువగా ప్రశాంతంగా గడిపే అవకాశం ఉంటుంది.వేసవి సెలవుల్లో గానీ, వర్షాకాలంలో గానీ చల్లగా ఉండే ప్రదేశానికి వెళ్లాలనుకుంటే కల్పెట్టా మంచి ఎంపిక. ఇది చాలా మందికి తెలియని చక్కటి ప్రకృతి అందాలు కలిగిన హిల్ స్టేషన్. కొత్తగా తెలుసుకోవాలని, ట్రాఫిక్, గందరగోళం లేకుండా ప్రశాంతంగా, చల్లని ప్రదేశంలో సమయం గడపాలని ఉంటే కల్పెట్టా తప్పక ఓసారి సందర్శించండి.

## 600 ఏళ్లుగా గంగానదిలో నిద్రిస్తున్న ఆంజనేయుడు.. ఇలాంటి ఆలయం ప్రపంచంలో ఇదొక్కటే..



ఓ భక్తుడి కలలో కనిపించిన ఆంజనేయుడు తన కోరికను ఆ భక్తుడికి తెలిపి వందల ఏండ్లుగా గంగమ్మ ఒడిలో నిద్రిస్తున్నాడు. ఈ నీటిలోఉన్న స్వామివారిని దర్శించుకోవడానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. చూడగానే భయం గొలిపే భారీ ఆకారంతో ఇక్కడి స్వామివారు నమ్మినవారికి నేనున్నాననే ధైర్యాన్నిస్తుంటాడు. ఇంతకీ ఈ ప్రత్యేకమైన ఆలయం ఎక్కడుంది... దీని విశేషాలేంటో చూద్దాం.ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, గంగా, యమున, సరస్వతి నదుల సంగమం వద్ద ఉన్న పవిత్ర నగరం. ఈ నగరానికి బడే హనుమాన్ దేవాలయం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీన్నే లేటే హనుమాన్ మందిర్ అని కూడా అంటారు. దాని ప్రత్యేకత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కారణంగా భక్తులను ఆకర్షిస్తుంది. ఈ దేవాలయం హనుమంతుని పడుకున్న విగ్రహానికి ప్రసిద్ధి చెందింది, ఇలాంటి విగ్రహం ఉన్న ప్రపంచంలోనే ఏకైక ఆలయం ఇది. ఈ దేవాలయం చరిత్ర, ప్రాముఖ్యతను తెలుసుకుందాం.. దేవాలయం చరిత్ర బడే హనుమాన్ దేవాలయం సుమారు 600-700 సంవత్సరాల పురాతనమైనదని నమ్ముతారు. ఈ యొక్క స్థాపనకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన కథ ప్రచారంలో ఉంది. కన్నౌజ్ నగరంలో ఒక ధనిక వ్యాపారి తన కోరికలు నెరవేర్చుకోవడానికి విధ్యాంచల్ కొండలలో హనుమాన్ దేవాలయాన్ని నిర్మించాడు. అతను ఒక భారీ హనుమాన్ విగ్రహాన్ని తయారు చేసి, దానిని వివిధ పవిత్ర స్థలాలలో స్నానం చేయించాడు. ప్రయాగ్‌రాజ్‌లోని సంగమం వద్దకు చేరుకున్నప్పుడు, అతనికి ఒక స్వప్నంలో ఈ విగ్రహాన్ని అక్కడే వదిలితే అతని కోరికలు నెరవేరుతాయని సూచన వచ్చింది. ఆ విధంగా, విగ్రహం అక్కడే స్థాపించబడింది. కాలక్రమేణా, ఈ విగ్రహం ఇసుకలో కప్పబడి, గంగా నీటిలో మునిగిపోయింది. తరువాత, రామ భక్తుడైన బాబా బాలగిరి జీ మహారాజ్ ఈ విగ్రహాన్ని కనుగొని, దానిని పూజించడం ప్రారంభించాడు.దేవాలయం ప్రత్యేక లక్షణాలు బడే హనుమాన్ దేవాలయం దాని అసాధారణ లక్షణాల కారణంగా ప్రసిద్ధి చెందింది. ఈ దేవాలయంలో హనుమంతుని విగ్రహం 20 అడుగుల వరకు ఉంటుంది. బడే హనుమాన్ దేవాలయం ప్రయాగ్‌రాజ్‌లోని సంగమ స్నానం పూర్తి పుణ్యాన్ని పొందడానికి తప్పనిసరిగా సందర్శించాల్సిన స్థలంగా భావిస్తారు. భక్తులు ఈ దేవాలయంలో హనుమంతుని దర్శనం చేసుకోవడం ద్వారా తమ స్నానం ఆధ్యాత్మిక ఫలితాన్ని పొందుతుందని నమ్ముతారు. మంగళవారం, శనివారాల్లో ఈ దేవాలయం భక్తులతో కిటకిటలాడుతుంది. హనుమాన్ జయంతి సమయంలో ఈ దేవాలయం అలంకరణలతో భక్తుల సందడితో కళకళలాడుతుంది.గంగా నదితో సంబంధంఈ దేవాలయం మరో ఆకర్షణ గంగా నదితో దాని ప్రత్యేక సంబంధం. హనుమంతుని విగ్రహం ఒక వైపు గంగా నీటిలో మునిగి ఉంటుంది. వర్షాకాలంలో గంగా నది ఉద్ధృతంగా ప్రవహించినప్పుడు, నీరు విగ్రహం పాదాలను తాకుతుందని చెబుతారు. ఈ దృశ్యం భక్తులకు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తుంటారు. దీనిని చూసేందుకు ఎందరో భక్తులు తరలివస్తుంటారు. గంగా నది ఈ దేవాలయంలోకి ప్రవేశించడం ప్రయాగ్‌రాజ్ ప్రపంచానికి శుభసూచకంగా పరిగణించబడుతుంది.సందర్శన సమయాలు, సౌకర్యాలు బడే హనుమాన్ దేవాలయం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు తెరిచి ఉంటుంది. దేవాలయం బాగంబరి గద్ది ద్వారా నిర్వహించబడుతుంది.

## కష్టకాలంలో జీవితాన్ని మార్చేసే పవర్ వీటికే ఉంది.. ఈ 6 శక్తివంతమైన మంత్రాల గురించి తెలుసా?

జీవితంలో మనకు ఎదురయ్యే ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందంటారు. ఎంతటి కష్టంనుంచైనా బయటపడేయడానికి హిందూ శాస్త్రంలో కొన్ని శక్తివంతమైన మంత్రాలు న్నాయని పండితులు చెప్తుంటారు. ఒక్కో దైవాన్ని స్మరిస్తూ చేసే ఈ మంత్ర జపానికి మనుషులకుండే బాధలు పటాపంచలవుతాయంటారు.ఈ మంత్రాలు ఆరోగ్యం, విజయం, జ్ఞానం, శాంతి వంటి అంశాలపై దృష్టి సారిస్తాయి.1.ఆయుష్షును పెంచే మహా మృత్యుంజయ మంత్రం:మహా మృత్యుంజయ మంత్రం శివునికి సంబంధించిన అత్యంత శక్తివంతమైన మంత్రం.ఈ మంత్రాన్ని రోజూ 108 సార్లు జపించడం ద్వారా ఎంత పెద్ద ఆరోగ్య సమస్యల నైనా అధిగమించవచ్చని, మరణ భయాన్ని తొలగించవచ్చని నమ్ముతారు. ఈ మంత్రం శారీరక, మానసిక బలాన్ని పెంపొందిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.2. అడ్డంకులను తొలగించే గణేశ మంత్రం:“ఓం గం గణపతయే నమః” అనే గణేశ మంత్రం, జీవితంలోని అడ్డంకులను తొలగించి విజయాన్ని అందిస్తుందని చెబుతారు. కొత్త పనులు ప్రారంభించే ముందు ఈ మంత్రాన్ని జపించడం శుభప్రదంగా భావిస్తారు. ఈ మంత్రం ఆత్మవిశ్వాసాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది.3. విద్యనిచ్చే సరస్వతీ వందన:సరస్వతీ దేవికి అంకితమైన సరస్వతీ వందన, విద్యార్థులకు జ్ఞాన సాధకులకు అత్యంత ప్రయోజనకరం. ఈ స్తోత్రం మేధస్సును, సృజనాత్మకతను మరియు ఏకాగ్రతను పెంచుతుందని నమ్ముతారు. విద్యా రంగంలో విజయం సాధించాలనుకునేవారు ఈ వందనను రోజూ పఠించవచ్చు.4. ఎల్లవేళలా రక్షించే హనుమాన్ చాలీసా:హనుమాన్ చాలీసా, హనుమంతునికి సంబంధించిన 40 శ్లోకాల సమాహారం. ఈ స్తోత్రాన్ని పఠించడం ద్వారా ధైర్యం, శక్తి మరియు రక్షణ లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. ప్రతికూల శక్తుల నుండి రక్షణ కల్పించడంలో ఈ స్తోత్రం ప్రత్యేకంగా ప్రసిద్ధి చెందింది.5. సవాళ్లను అధిగమించడానికి దుర్గా మంత్రం:“ఓం దుం దుర్గాయై నమః” అనే దుర్గా మంత్రం, జీవితంలోని సవాళ్లను ఎదిరించే శక్తిని ఇస్తుందని చెబుతారు. దుర్గాదేవి శక్తిని ప్రసాదించే ఈ మంత్రం, కష్ట సమయాల్లో ధైర్యం మరియు స్థిరత్వాన్ని అందిస్తుంది.6. మానసిక ఆరోగ్యానికి శాంతి మంత్రం:శాంతి మంత్రం, మనస్సును శాంతపరచడానికి సానుకూల శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

## ప్రైవేటు స్కూల్ వద్దు.. అంగన్వాడి కేంద్రాలు ముద్దులా పిల్లలకు విద్యాభ్యాసం..

### చిట్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌతు జయప్రద.





**రేగొండ,ఏప్రిల్ 26 :**ప్రభుత్వాల ప్రోత్సహంతో గ్రామాలలో మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు అక్షరాభ్యాసం నుంచి యూకేజీ వరకు క్రమశిక్షణతో ఆటపాటలతో ఆరోగ్యంగా తీర్చిదిద్ది రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌతు జయప్రద పేర్కొన్నారు.శనివారం చిట్యాల మూడవ కేంద్రంలో అన్యువల్ డే ప్రోగ్రాం అరుణ, భాగ్యమ్మ అంగన్వాడి టీచర్స్ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జయప్రద హాజరై జూన్24 నుండి ఏప్రిల్ 25 వరకు 11 నెలలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న ప్రీస్కూల్ కార్యక్రమాలన్నింటినీ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలతో తల్లులకు చేయించి చూపించడం జరిగిందన్నారు. ఆటలు పాటలు కథలు ఇంగ్లీష్ తెలుగు బోధనా అక్షరాలు అంకెలు వయసుల వారీగా పిల్లల బరువు ఎత్తులు ఏ స్థాయిలో ఉన్నవని ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా చేసి చూపించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల ముఖ్య ఉద్దేశం ప్రైవేట్ స్కూల్లువద్దు.. అంగన్వాడీ ముద్దు.. అనే నినాదంతో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో చేర్పించినట్లయితే పిల్లల శారీరక మానసిక కండరాల అభివృద్ధి ఆలోచన శక్తి మేధాశక్తి అభివృద్ధి చెందని నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతారాని సూపర్వైజర్ జయప్రద అన్నారు.ఆరు సంవత్సరాలురాగానే ఏ స్కూళ్లకు పంపించిన పిల్లలందరు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకుంటారని, ప్రైవేట్ స్కూల్ కి పంపడం వల్ల చిన్న వయసులో ఆడి పాడి సంతోషంగా గడపాల్సిన వయసులో ప్రైవేట్ స్కూల్ బందికానలో బంధించకండి.. ప్రస్తుతం శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, మంత్రులు, జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి పరుచుట కొరకు పిల్లలు సంతోషంగా ఉత్సాహంగా ఉండుట కొరకు భవనాలను రిపేర్ చేయించడం రకరకాల పెయింటింగ్ వేయించడం యూనిఫామ్ ఇవ్వడం పిల్లలు కూర్చోవడానికి మ్యాట్స్ ఎన్నో రకాల ఆట వస్తువులను కూడా సమకూర్చడం జరుగుతుందని జయప్రద అన్నారు. అలాగే పిల్లలకు ముఖ్యంగా రుచికరమైన భోజనాన్ని వేడిగా అందించడం జరుగుతున్నదని, అందరూ అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ, భాగ్యమ్మ ,జ్యోతి, భాగ్యలక్ష్మి, సంధ్యారాణి, సుజాత ,మహిళలు, తల్లులందరికి పిల్లల గ్రోత్ కార్డ్స్ అభివృద్ధి పరిశీలన పత్రాలు అందివ్వడం జరిగిందని సూపర్వైజర్ జయప్రద తెలిపారు.

## 27 నాటి ఎల్కతుర్తి రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి..

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర..





**రేగొండ,ఏప్రిల్26 :**బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా 27న ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న రజితోత్సవ వేడుకలకు గ్రామాల నుంచి ప్రజలు పార్టీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి విజయవంతం చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు.రేగొండ మండలంలో శనివారం బిఆర్ఎస్ మండల జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులతో మాజీ ఎమ్మెల్యే గండ్ర గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రేగొండ మండలం తిరుమలగిరి,జూబ్లీ నగర్, ఆర్ జి తండా, బాగిర్తిపేట, దుంపిల్లపల్లి గ్రామాలలో వేరువేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర పాల్గొని సభకు తరలి వచ్చే శ్రేణులకు సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లను చేస్తున్న నేపథ్యంలో భారీగా తరలించే విధంగా దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ,ఆంధ్రపాలకుల చెర నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని తనదైన మార్క్ పాలనతో కేసీఆర్ ముందుకు నడిపించారన్నారు,బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం తో పాటు భూపాలపల్లి నియోజకవర్గాన్ని నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందు ఉందాని అన్నారు.ఆంధ్రపాలకుల పరిపాలనలో తెలంగాణ ప్రజలకు జరుగతున్న అన్యాయాల నుండి తెలంగాణ ప్రజల కష్టాలను నెరవేర్చడం కొరకు ప్రత్యేక తెలంగాణయే శరణ్యం అని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నీళ్ళు, నిధులు, నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ, ఉద్యమనేత కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరిని ఒక్కే తాటిపై నడిపించి అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.. ప్రపంచమే నిబ్బరపోయేలా రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. తెలంగాణ ప్రజలను తన నీడన కాపాడుకున్న జెండా గులాబీ జెండా..కేసీఆర్ తన మార్క్ పాలనలో అభివృద్ధి సంక్షేమ రంగంలో కారు వేగంతో దూసుకెళ్లి అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, పదవుల కోసం పుట్టిన పార్టీ కాదు తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ 2025 నాటికి 25 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమ గడ్డ ఓరుగల్లు (ఎల్కతుర్తి) వేదికగా నిర్వహిస్తున్న రజతోత్సవ బహిరంగ సభకు లక్షలాదిగా తరలుదాం బహిరంగ సభను విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ కుందూరు విద్యాసాగర్ రెడ్డి, మాజీ జిల్లా కోపరేషన్ సభ్యులు మహమ్మద్ రహీం,జిల్లా రైతు సమన్వయ నాయకులు ఇంగే మహేందర్,టౌన్ కోలపాక బిక్షపతి, బండి రమేష్ గౌడ్, పిఎసిఎస్ వైస్ సామల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్లు బిక్య నాయక్, బొక్క భాస్కర్, పెండల శంకర్, గోపు రాం రెడ్డి, బజారు సుధాకర్ రెడ్డి, వెంకటస్వామి, రవి, పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిరుమలగిరి గ్రామంలో గోపు రామ్ రెడ్డి రెడ్డి, బజారు సుధాకర్ రెడ్డి యూత్ నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన మిస్ ఇండియా నందిని గుప్తా





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 26 :**మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం సాయంత్రం మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు పుష్పగుచ్చాలు అందజేసి వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు హరి శ్ శర్మ, మా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించగా శిల్పకలను చూసి ఆశ్చర్యపోయారు. సరిగమలు నీటిలో తేలియాడ ఇటుకలు చిన్న రంధ్రాలను చూసి ఆనందించారు. అనంతరం మాట్లాడు తూ గ్రామ ఉపాధ్యాయులన్నీ మరోసారి సందర్శించాలని పూర్తిగా చూడలేకపోయాను మరోసారి సందర్శించి రామప్ప గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు వారి వెంట తహసిల్దార్ గిరిబాబు ఎస్ఐ సతీష్ టూరిజం, పోలీస్, పురావస్తు, రెవెన్యూ శాఖ దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు

## కోర్టు డ్యూటీ కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 26 :**ములుగు జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ కోర్ట్ లైజనింగ్ అధికారులతో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు.అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కేసులో సాక్షులకు విధిగా సమన్లు అందచేసి కోర్టు కి హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్ధవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.వారంట్లను అమలు చేసి అనుమానితులను/నేరస్థులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగేలాగా చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డి సి ఆర్ బి డిఎస్పీ కిషోర్ కుమార్, డి సి ఆర్ బి ఎస్సై లు జగదీష్, ఐటీ సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య , కోర్టుల లైసన్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ అధికారులు ట్రైన్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## వాషింగ్ మెషిన్ క్లీనింగ్ ఇంత సింపులా.. ఈ రెండు ఐటెమ్స్‌తో డీప్ క్లీన్ చేసేయండిలా

కొద్ది రోజులు వాడగానే వాషింగ్ మెషిన్ టబ్ నుంచి ఒక రకమైన వాసన వస్తుంటుంది.ఇందులో బట్టలు ఉతికినప్పుడు అదే వాసన బట్టల్లో కూడా తెలుస్తుంది. చాలా మంది దీని కోసం రకరకాల ఫ్రాగ్రెన్స్ ఉన్న లిక్విడ్స్ తెచ్చి వేస్తుంటారు. కానీ మెషిన్ క్లీనింగ్ గురించి ఆలోచించరు. దీని క్లీనింగ్ కోసం ఇంట్లో ఉండే ఈ రెండు పదార్థాలను ఉపయోగిస్తే మీ మెషిన్ కొత్తదానిలా మెరవడం ఖాయం.ఈ రోజుల్లో వాషింగ్ మెషిన్ ఒక అత్యవసర గృహోపకరణంగా మారింది. ఈ మెషీన్ల వాడకం మొదలైన తర్వాత చాలా మంది మహిళలకు పెద్ద పని భారం తప్పింది. కానీ మెషిన్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోతే, మురికి, బ్యాక్టీరియా అందులో జామైపోతుంది.దీని వల్ల బట్టలు ఉతికినప్పటికీ దుర్వాసన వస్తుంటాయి. వాటి నాణ్యతను, మెషిన్ లైఫ్ మీద కూడా ఈ ప్రభావం పడుతుంది. మార్కెట్‌లో లభించే రసాయన క్లీనర్లకు బదులుగా, ఉసిరికాయ (ఆమ్లా) మరియు నిమ్మకాయ వంటి సహజ పదార్థాలతో వాషింగ్ మెషిన్‌ను సులభంగా, సురక్షితంగా శుభ్రం చేయవచ్చు. ఈ రెండు సహజ పదార్థాలను ఉపయోగించి వాషింగ్ మెషిన్‌ను ఎలా క్లీన్ చేయాలో తెలుసుకుందాం. ఇది మీ మెషిన్‌ను కొత్తగా మెరిపించేస్తుంది.ఉసిరికాయతో వాషింగ్ మెషిన్ శుభ్రం చేయడం ఉసిరి కాయలో సహజ ఆమ్ల గుణాలు ఉంటాయి, ఇవి మెషిన్ లోని మురికి,సున్నపు నిక్షేపాలు,బ్యాక్టీరియాను తొలగించడంలో సమర్థ వంతంగా పనిచేస్తాయి. ఈ పద్ధతి కోసం, 3-4 టేబుల్ స్పూన్ల ఉసిరికాయ పొడిని తీసుకోండి. దానిని వాషింగ్ మెషిన్ డ్రమ్‌లో ఖాళీగా ఉన్నప్పుడు వేయండి. ఒక కప్పు వేడి నీటిని డిటర్జెంట్ ట్రేలో పోసి, మెషిన్‌ను హాట్ వాటర్ సైకిల్‌లో 30-40 నిమిషాల పాటు రన్ చేయండి.ఉసిరికాయ పొడి డ్రమ్ లోపలి భాగంలో ఉన్న మురికిని కరిగించి,దుర్వాసనను తొలగిస్తుంది.సైకిల్ పూర్త యిన తర్వాత, డ్రమ్‌ను తడి గుడ్డతో తుడిచి, మెషిన్ ను గాలి ఆరేలా తెరిచి ఉంచండి. ఈ పద్ధతిని నెలకు ఒకసారి చేయడం వల్ల మెషిన్ శుభ్రంగా సమర్థవంతంగా ఉంటుంది .నిమ్మకాయ ను ఇలా వాడండి.నిమ్మకాయలోని సిట్రిక్ ఆమ్లం బ్యాక్టీరియాను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తుంది, అదే సమయంలో మెషిన్‌కు తాజా వాసనను అందిస్తుంది. రెండు నిమ్మకాయల రసాన్ని తీసుకోండి లేదా 2 టేబుల్ స్పూన్ల సిట్రిక్ ఆమ్ల పొడిని ఒక కప్పు నీటిలో కలపండి.ఈ మిశ్రమాన్ని డిటర్జెంట్ ట్రేలో పోసి, మెషిన్‌ను ఖాళీగా హాట్ వాటర్ సైకిల్‌లో రన్ చేయండి.

## 'మేం సిద్ధం.. ఏ భూమి కాదు దూరం భారత సైన్యం రణ గర్జన



"దేనికీ భయపడం.. ఏ శక్తీ మమ్మల్ని ఆప లేదు.. ఏ భూభాగమూ మాకు దూరమైంది కాదు.. క్లిష్టమైనది కాదు.. మే సిద్ధం.. ఎప్పుడూ సిద్ధమే"భారత సైన్యం రణ గర్జన ఇది.. పెహల్గామ్ దారుణం తర్వాత ప్రత భారతీయుడి రక్తమూ మరుగుతోంది.. కులమత వర్గ ప్రాంతాలకు అతీతంగా అందరిదీ ఒకటే డిమాండ్.. ప్రతీకారం తీర్చుకోవాలని.సింధూ జలాల ఒప్పందం రద్దు.. నియంత్రణ రేఖ వెంట పహారా పటిష్ఠం.. మరోవైపు కశ్మీర్ లోనే ఉగ్రవాదుల గాలింపు ముమ్మరం.. పాక్ జాతీయులను గుర్తించి పంపించి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు. పాకిస్థానీలకు జారీ చేసే 14 రకాల వీసాల రద్దు.. పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు .. ఇలా ఒకటేమిటి...? ఒకదాని వెంట ఒకటి చర్యలు వేగంగా జరుగుతున్నాయి.అటు పాకిస్థాన్ లోనూ వణుకు పుడుతోంది. భారత్ ఎప్పుడు తమవైపు విరుచుకుపడుతుందోనన్న భయం ఉన్నప్పటికీ.. మేకపోతు గాంభీర్యం నటిస్తోంది. మరోవైపు పాక్ నేతలు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తుండగా.. వారి సైన్యానికి మాత్రం మనసులో భయం పట్టుకుంది.ఈ నేపథ్యంలోనే భారత ఆర్మీ పోస్ట్ చేసింది. ఇప్పటికే నేవీ తన సంసిద్ధతను తెలియజేయగా.. ఇప్పుడు ఆర్మీ కూడా కదన కుతూహలం వ్యక్తం చేసింది.అసలే పాకిస్థాన్ తో మూడు యుద్ధాలలో గెలిచిన ధైర్యం.. ప్రజల ప్రాణాలు కోల్పోవడంతో మరుగుతున్న రక్తం.. ఈ నేపథ్యంలో తాము ఎలాంటి పరిస్థితులకైనా భయపడేది లేదని.. ఎవరూ తమను ఆపలేరని పోస్ట్ చేసింది.అంతేకాకుండా ఏ భూభాగమూ తమకు దూరం కాదు అంటూ పరోక్షంగా పాకిస్థాన్ అంతకుమించి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను కూడా టార్గెట్ చేస్తామనే పరోక్షహెచ్చరికను జారీచేసింది. ఏదీ క్లిష్టమైనది కాదు.. మేం ఎప్పుడూ సిద్ధమే అని ప్రకటించడం వెనుక పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నా ముందుకే వెళ్తామని ప్రకటించింది.

## ఇక్కడ చనిపోయిన వారిని బంధువులే తింటారు



**కొరియా:**ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదు. మృత్యువు ఒక శాశ్వత సత్యం.. దానిని ఎవరూ తప్పించుకోలేరు. ఒక వ్యక్తి మరణించినప్పుడు అతనికి అంత్యక్రియలు నిర్వహిస్తారు. అయితే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అంత్యక్రియలకు సంబంధించిన రకరకాల ఆచారాలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ ఆచారాలు వింతగా ఉంటాయి. వాటి గురించి ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.టిబెట్‌లో బౌద్ధమతస్తుల అంత్యక్రియల పద్ధతి చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడ ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలను ఆకాశంలో నిర్వహిస్తారు. ఒక వ్యక్తి మృతదేహాన్ని ముక్కలుగా చేసి వాటిని రాబందులకు ఆహారంగా వేస్తారు. దక్షిణ కొరియాలో చనిపోయిన వారి అవశేషాలను కంప్రెస్ చేసి టెక్నాలజీ ద్వారా రంగురంగుల పూసలుగా తయారు చేస్తారు. ఇవి రత్నాల రాళ్లలా కనిపిస్తాయి.పూర్వకాలంలో పాపువా న్యూ గినియాలోని మెలనేషియన్లు, బ్రెజిల్‌లోని వారి తెగ ప్రజలు తమ తెగకు చెందిన చనిపోయిన బంధువుల అవశేషాలను తినేవారు. ఘూనాలో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులతో కలిసి సమాధి చేయడానికి ఇష్టపడతారు. అందుకే అక్కడ చనిపోయిన వారిని వివిధ రకాల శవపేటికల్లో ఖననం చేస్తారు. న్యూ ఓర్లీన్స్‌లో ప్రజల సంగీత ప్రేమ ప్రత్యేకమైనది. ఇక్కడ ప్రజలు తమ బంధువులకు వీడ్కోలు పలికేటప్పుడు పెద్ద పెద్ద హార్న్‌లతో కూడిన బ్యాండ్‌ను వాయిస్తారు.
వాయవ్య ఫిలిప్పీన్స్‌లో చనిపోయిన వారి బంధువులు వారి కళ్లను దానం చేస్తారు లేదా వారి కళ్లకు గంతలు కట్టేస్తారు. బ్రిటిష్ కొలంబియా, పశ్చిమ యునైటెడ్ స్టేట్స్‌లోని హైడా తెగ ప్రజలు మృతదేహాన్ని గుజ్జుగా చేసి ఆ గుజ్జును సూట్‌కేస్‌లో లేదా పెట్టెలో పెట్టి చనిపోయిన వ్యక్తి ఇంటి బయట పాతిపెడతారు.

## ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ రోడ్డు నడుస్తూనే ఛార్జింగ్





**హైదరాబాద్:**ప్రస్తుతం టెక్నాలజీ యుగం నడుస్తోంది. టెక్నాలజీ వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా పనులు ఈజీ అయిపోయాయి. ఇకపోతే ఏఐ వచ్చిన తర్వాత ఎన్నో రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ జీవితాన్ని సులభతరం చేయగా, ఇతర టెక్నాలజీలు కూడా ఇప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అలాగే మార్కెట్‌లోకి ఎలక్ట్రిక్ కార్లు వచ్చినప్పటి నుంచి కారు నడపడం మరింత ఈజీ అయిపోయింది. ఎలక్ట్రిక్ కార్లలో డీజిల్ లేదా పెట్రోల్ గురించి చింతించాల్సిన పనిలేదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే చాలు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లిపోవచ్చు. అందుకే ఒక దేశం ఏకంగా తన రోడ్డునే ఎలక్ట్రిక్ మార్చింది. దాని గురించి తెలుసుకుందాం.ఇప్పటివరకు మీరు ఎలక్ట్రిక్ కార్ల గురించి విన్నాం.. కానీ ఇప్పుడు ఎలక్ట్రిక్ రోడ్డు కూడా వచ్చేసింది. స్వీడన్ ప్రపంచంలోనే మొదటిసారిగా ఈ సంవత్సరం పర్మనెంట్ ఎలక్ట్రిఫైడ్ రోడ్డును ఓపెన్ చేయబోతుంది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏమిటంటే దీనిపై నడుస్తున్నప్పుడు ఎలక్ట్రిక్ వాహనాలను సులభంగా ఛార్జ్ చేయవచ్చు. ఈ యూరోపియన్ దేశం దాదాపు 3000 కిలోమీటర్ల మేర రోడ్డును ఎలక్ట్రిఫైడ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల కోసం బలమైన ఎకోసిస్టమ్‌ను సృష్టిస్తున్నారు.ఎలక్ట్రిక్ వాహనాల యజమానులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే వారు ఈ రోడ్డుపై నడుస్తూనే తమ వాహనాలను ఛార్జ్ చేసుకోగలరు. దీని కోసం ఛార్జ్ చేయాల్సిన వాహనానికి ఒక మూవబుల్ ఆర్మ్‌ను అమర్చాలి. దాని ద్వారానే కారు ఛార్జ్ అవుతుంది. మూవబుల్ ఆర్మ్ రోడ్డులో అమర్చిన ట్రాక్‌కు కనెక్ట్ అవుతుంది. దానిపై నుండి వెళ్ళే వాహనం బ్యాటరీని ఛార్జ్ చేస్తుంది. ఇలాంటి రోడ్డును నిర్మించడానికి ఒక కిలోమీటరుకు 1.2 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది. ఈ రోడ్డు ప్రత్యేకత ఏమిటంటే దీని పైభాగంలో విద్యుత్ ఉండదు. దానిపై చెప్పులు లేకుండా కూడా నడవవచ్చు.

## జీవీఎంసీపై కూటమి జెండా రెపరెప



**విశాఖ పట్నం:**గ్రేటర్ విశాఖ పట్నం మునిసిపల్ కార్పొరేషన్ పూర్తిగా కూటమి పార్టీలకు హస్తగతమైంది. ఇటీవల వైసీపీ నాయకురాలు, జీవీఎంసీ మేయర్ వెంకట హరి కుమారిపై అవిశ్వాసం పెట్టిన కూటమి పార్టీలు.. దీనిని నెగ్గించు కున్నాయి. దీంతో ఆమె పదవీచ్యుతురాలైంది. ఇక, మరో కీలక ఘట్టం మిగిలిన నేపథ్యంలో తాజాగా అది కూడా పూర్తి చేసుకుని.. జీవీఎంసీపై కూటమి జెండాను రెపరెపలాడించింది. మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన దరిమిలా.. డిప్యూటీ మేయర్‌ను కూడా అదే పద్ధతిలో దింపేయాల్సి ఉంది.ఈ క్రమంలో వైసీపీ నాయకుడు, డిప్యూటీ మేయర్ జియాన్ని శ్రీధర్‌పై తాజాగా శనివారం.. ఉదయం సభ్యులు అవిశ్వాసం ప్రవేశపెట్టారు. కలెక్టర్ హరీందర్ ప్రసాద్ ప్రవేశ పెట్టిన తీర్మానానికి అనుకూలంగా 74 మంది సభ్యులు(కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు) అనుకూలంగా ఓటేశారు. కార్పొరేషన్‌లో మొత్తం 98 మంది కార్పొరేటర్లు ఉండగా.. వైసీపీ నుంచి 23 మంది బయటకు వచ్చారు. వీరు కూటమి పార్టీలకు జై కొట్టారు. మిగిలిన వారు..అసలు కౌన్సిల్‌కు కూడా రాలేదు.ఈ క్రమంలో వచ్చిన 74 మంది డిప్యూటీ మేయర్ జియాన్ని శ్రీధర్‌కు ఓటేశారు.

## కేసీఆర్‌కు థ్రెట్.. ఎంపీ అరవింద్ షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపైన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. కేసీఆర్‌కు ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే గత కొన్నేళ్లుగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఉంటున్నారని అన్నారు. అందరు ఒకే దగ్గర ఉంటే తనను కుటుంబ సభ్యులే చంపే అవకాశం ఉందనే భయంతో కేసీఆర్ దూరంగా ఉంటున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ(శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియాతో మాట్లాడారు.కన్నా బిడ్డలు ఆయనను కలవాలన్న ముందుగా అపాయింట్మెంట్ ఉండాల్సిందేనని ఎంపీ ధర్మపురి అరవింద్ చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై వ్యక్తం చేశారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 38 మంది మావోయిస్టులు హతం

**ఛత్తీస్‌గఢ్ :**మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. భారత్‌ను మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన సంగతి తెలిసిందే. అలా ప్రకటించిన కొద్ది రోజులకే భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం సంచలనం రేపుతోంది. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతకు భద్రతా దళాలు చేపట్టిన విస్తృత ఆపరేషన్‌లో ఏకంగా 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి ఐదు రోజులపాటు సాగిన ఈ ప్రత్యేక ఆపరేషన్ మావోయిస్టులకు ఊహించని, కోలుకోలేని దెబ్బగా నిలిచింది.
గతంలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ,



ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో వారి కార్యకలాపాలు దాదాపుగా క్షీణించాయి. అయితే, ఒకప్పుడు తెలంగాణ నుంచి మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితులైన అనేకమంది ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అటవీ ప్రాంతాలకు తరలివెళ్లారు. అక్కడ భద్రంగా ఉండవచ్చనే ఉద్దేశంతో వారు ఆ ప్రాంతాన్ని తమ స్థావరంగా మార్చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ఛత్తీస్‌గఢ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం.. ఈ దిశగా చర్యలు ముమ్మరం చేసింది.దీనిలో భాగంగానే గత ఐదు రోజులుగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహించాయి. గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో మావోయిస్టుల కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. మరోవైపు, మావోయిస్టులు కూంబింగ్ చర్యలను నిలిపివేయాలని, శాంతి చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మావోయిస్టుల ఆనవాళ్లను గుర్తించిన భద్రతా దళాలు వారిపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు మరణించినట్లు కేంద్ర హోంశాఖ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఈ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఏపీ లిక్కర్ స్కామ్ ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డి



**అమరావతి :**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డిని ప్రధాన నిందితుడిగా భావించి పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో సజ్జల శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసింది.శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఏపీ సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న సజ్జల శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు. శనివారం సాయంత్రానికి ఆయనను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన రాజ్ కసిరెడ్డికి తోడల్లుడు అయిన చాణక్య ఇచ్చిన సమాచారం ఆధారంగానే శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.–ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డిరామకృష్ణారెడ్డితో సంబంధం ఏమిటిసజ్జల శ్రీధర్ రెడ్డి అనగానే చాలామందికి ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అని సందేహం రావొచ్చు. అయితే, ఈయన రామకృష్ణారెడ్డి కుమారుడు కాదు. కడప జిల్లా పులివెందుల పరిధిలోని తొండూరు మండలం తుమ్మలపల్లికి చెందిన శ్రీధర్ రెడ్డికి, రామకృష్ణారెడ్డికి బంధుత్వం ఉన్నప్పటికీ, అది దగ్గరి చుట్టరికం కాదు.–ఎస్పీవై రెడ్డి అల్లుడు.. వ్యాపారం, రాజకీయ నేపథ్యం:సజ్జల శ్రీధర్ రెడ్డి నంద్యాల నుంచి ఓ దఫా ఎంపీగా పనిచేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, నంది పైపుల అధినేత ఎస్పీవై రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం ఆయన పులివెందుల నుంచి తన మకాంను నంద్యాలకు మార్చారు. నంద్యాల కేంద్రంగా మామగారి వ్యాపారాలను చూసుకుంటున్నారు. అంతేకాకుండా తన సతీమణి సుజలతో కలిసి ఎస్పీవై రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కూడా అందుకున్నారు.శ్రీధర్ రెడ్డి 2012లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో జనసేనలో చేరి నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన జనసేనను వీడి వైసీపీలో చేరారు. పులివెందుల నేటివిటీ, సజ్జల ఇంటిపేరుతో ఆయన తక్కువ కాలంలోనే జగన్‌కు దగ్గరయ్యారని సమాచారం.–లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్రధారిగా ఆరోపణలు: జగన్ ప్రభుత్వ హయాంలో 'జే బ్రాండ్స్'గా ముద్రపడిన మద్యం బ్రాండ్లు ఎక్కువగా నంద్యాల పరిధిలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కేంద్రంగానే తయారయ్యాయని ఆరోపణలున్నాయి. లిక్కర్ ముఠా ఇతర కంపెనీల నుంచి సేకరించిన మద్యాన్ని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌లోనే తమ ప్రమాణాల మేరకు నాణ్యతను మార్చి ప్యాక్ చేశాడని ఆరోపణలున్నాయి.. ఈ విధంగా మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కీలక కేంద్రంగా మారిపోయిందని సిట్ విచారణలో తేల్చిందని సమాచారం.మద్యం పాలసీ రూపకల్పన, ఆయా బ్రాండ్ల ఎంపిక, కంపెనీల నుంచి ముడుపుల ఖరారు, వాటిని స్వీకరించడం, గమ్యస్థానాలకు తరలించడం వంటి అనేక కార్యకలాపాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ భావిస్తోంది. ఈ దందాలో రాజ్ కసిరెడ్డికి ఏ మేర పాత్ర ఉందో, శ్రీధర్ రెడ్డికి కూడా అంతే కీలక పాత్ర ఉందని సిట్ తమ దర్యాప్తులో అనుమానిస్తోంది. తాజా అరెస్ట్ ఏపీ రాజకీయాల్లో, ముఖ్యంగా మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో మరో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు.

# 'సివిల్స్' ఎంత టఫ్ టాప్ 10 ర్యాంకర్ల మార్కులే నిదర్శనం




**హైదరాబాద్:** మూడు రోజుల క్రితం దేశంలోనే అత్యంత కఠినమైన సివిల్స్ ఎగ్జామ్స్ కు సంబంధించిన ఫలితాలు వెల్లడి కావటం తెలిసిందే. దేశంలోనే అత్యుత్తమ సర్వీసుకు సంబంధించిన ఈ పరీక్షను క్రాక్ చేయటం అంత మామూలు విషయం కాదు. ఏళ్లకు ఏళ్లు తపస్సు మాదిరి చేస్తుంటారు. అలాంటి పరీక్షను క్రాక్ చేయటమే కాదు.. అత్యుత్తమ ర్యాంక్ ను సాధించిన వారికి సంబంధించిన ఒక విషయం తెలిస్తే మీరు ఆశ్చర్యపోవటం ఖాయం.తాజాగా ప్రకటించిన సివిల్స్ 2024లో టాప్ 10 ర్యాంకర్లకు వచ్చిన మార్కులు బయటకు వెల్లడయ్యాయి. ఈ వివరాల్ని చూసినప్పుడు ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా టాప్ ర్యాంకర్లు అంటే.. వందకు 90 ప్లస్ మార్కులు ఖాయంగా వస్తుంటాయి. అందరికి తెలిసిన పది.. ఇంటర్.. ఐఐటీ.. నీట్ లాంటి పరీక్షల్లో 90 ప్లస్ శాతం ఖాయంగా ఉంటుంది. ఆ మాటకు వస్తే కొందరు వందకు వంద రావటం కనిపిస్తుంది.అయితే.. దేశంలోనే అత్యంత క్లిష్టమైన.. కష్టమైన సివిల్స్ ఎగ్జామ్ లో ఈ ఏడాది టాపర్ గా నిలిచారు శక్తి దూబే. ఆమెకు వచ్చిన మార్కులు ఎన్నో తెలుసా? ఆ విషయాన్ని తెలుసుకునే ముందు.. ఈ ఎగ్జామ్ కు ఎన్ని మార్కులకు ఉంటుంది? ఎగ్జామ్ ప్యాట్రన్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.మొత్తం మూడు దశల్లో ఈ పరీక్ష నడుస్తుంది. ప్రిలిమ్స్.. అందులో పాస్ అయితే మెయిన్స్.. దాన్ని అధిగమిస్తే ఇంటర్వ్యూ. ఆ తర్వాతే ర్యాంకు. ఇంత ప్రాసెస్ ఉండటం.. మార్కులు అంత ఆషామాషీగా రాకపోవటం లాంటివి మామూలే. ఈ మూడు అంచెల్లో సాగే ఈ పరీక్షకు మొత్తం మార్కులు 2025.. ఇందులో మెయిన్ రాతపరీక్షకు 1750 మార్కులు ఉంటాయి. ఇంటర్వ్యూకు 275 మార్కులు ఉంటాయి. 2024 సివిల్స్ లో మొదటి ర్యాంకును సొంతం చేసుకున్న శక్తి దూబేకు వచ్చిన మారకులు అక్షరాల 1043 మాత్రమే. అంటే.. మొత్తం మార్కుల్లో 59.6 శాతం మార్కులే వచ్చాయి.ఇక్కడ చెప్పేదేమంటే.. సివిల్స్ లో స్కోర్ చేయటం అంత తేలికైన విషయం కాదన్నది. శక్తిదూబేకు వచ్చిన 1043 మార్కుల్లో కూడా.. రాతపరీక్షలో 851 మార్కులు (1750 మార్కులకు 50 శాతం కంటే తక్కువ) ఇంటర్వ్యూలో 200 మార్కులు (275 మార్కులకు అంటే 72.7 శాతం) వచ్చాయి. టాపర్ కు వచ్చిన మార్కులే ఇలా ఉంటే.. మిగిలిన వారికి వచ్చే మార్కులు ఎలా ఉంటాయో అర్థమవుతుందిరెండో ర్యాంకర్ హర్షిత గోయల్ 1038 మార్కులు రాగా.. మూడో ర్యాంకును సొంతం చేసుకున్న డోంగ్రే అర్చిత్ పరాగ్ కు సైతం రెండో ర్యాంకర్ కు వచ్చినట్లే 1038 మార్కులు వచ్చాయి, మరి.. ఇద్దరికి ఒకే మార్కులు వచ్చినప్పుడు దేని ఆధారంగా ఒకరికి సెకండ్ ర్యాంకు.. రెండో వారికి మూడో ర్యాంక్ అన్నది చూస్తే.. రాతపరీక్షలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వారికి మెరుగైన ర్యాంక్ ను కేటాయిస్తారు.నాలుగో ర్యాంకర్ షా మార్గి చిరాగ్ కు 1035 మార్కులు.. ఐదో ర్యాంకర్ ఆకాశ్ గార్గ్ కు 1032.. ఆరో ర్యాంకర్ కోమల్ పునియాకు 1032.. ఏడో ర్యాంకర్ ఆయుషీ బన్సల్ 1031.. ఎనిమిదో ర్యాంకర్ రాజ్ క్రిష్ణ ఝూ 1031 మార్కులు.. తొమ్మిదో ర్యాంకర్ ఆదిత్య విక్రమ్ అగర్వాల్ కు1027.. పదో ర్యాంకర్ మయాంక్ త్రిపాఠికి 1027 మార్కులు వచ్చాయి. టాపర్ నుంచి టాప్ 10 ర్యాంకులు సాధించిన వారిని చూస్తే.. వారి మధ్య మార్కుల వ్యత్యాసం చాలా చాలా తక్కువగా కనిపిస్తుంది. ఒక్క టాపర్ కు సెకండ్ ర్యాంకర్ కు మధ్య మాత్రమే 5 మార్కులు తేడా ఉంది. మిగిలిన వారికి చూస్తే.. సమానంగా ఉండటం కనిపిస్తుంది.

# సరిహద్దుల్లో ఉత్కంఠ.. పోస్తున్న పాకిస్తాన్

**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ దాడికి ముందే పాకిస్థాన్‌కు దీని గురించి తెలుసా? ఒకవేళ భారత్ దీనికి ప్రతిస్పందనగా తమ మీద చర్యలు తీసుకుంటే ఎలా ఎదుర్కోవాలనే వ్యూహంతో పాకిస్థాన్ ఉందా? సరిహద్దుల్లోని తాజా పరిస్థితులను గమనిస్తున్న అమెరికా నిఘా వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. పాకిస్థాన్ ముందే యుద్ధానికి సన్నద్ధమవుతోందని, సరిహద్దుల్లో భారీగా సైన్యాన్ని మోహరించిందని స్పష్టం చేస్తున్నాయి. అమెరికాలోని పెంటగావ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్ తమపై దాడి చేయవచ్చని పాక్ ముందుగానే ఊహించింది. ఒకవేళ అలా జరిగితే వెంటనే స్పందించడానికి, ప్రతిఘటించడానికి పక్కా ప్రణాళికలు రెడీ చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి ఎత్తైన ప్రాంతాల్లో పాకిస్థాన్ సైన్యం గతంలో ఎన్నడూ లేనంత భారీగా మోహరించి ఉండటమే దీనికి నిదర్శనం. సాధారణంగా అక్కడ ఒకటి లేదా ఇద్దరు సైనికులు మాత్రమే ఉంటారని, ఇప్పుడు పెద్ద సంఖ్యలో దళాలు



ఉండడం వారి వ్యూహంలో భాగమేనని అమెరికా నిఘా వర్గాలు భావిస్తున్నాయి.గతంలో భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌ను దృష్టిలో ఉంచుకుని అలాంటి చర్యలకు అవకాశం ఉందని పాకిస్తాన్ ముందే అంచనా వేసింది. అందుకే సరిహద్దుల్లో లెటెస్ట్ నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో పాటు శక్తివంతమైన దళాలను మోహరించింది. భారత్ ఒకవేళ సర్జికల్ స్ట్రైక్స్కు పాల్పడినా దీటుగా తిప్పికొట్టేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని పెంటగాన్ అధికారులు చెబుతున్నారు. అంతేకాదు, భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో భారత సైన్యం తమ స్థావరాలపై కాల్పులు జరిపే అవకాశం ఉందని గ్రహించిన పాకిస్థాన్, రాత్రికి రాత్రే కొన్ని ముఖ్యమైన స్థావరాలను ఖాళీ చేసిందని కూడా వారు తెలిపారు.మొత్తం మీద చూస్తే పాకిస్థాన్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. పహల్గాం ఉగ్రదాడి నుంచి భారత్ తేరుకుని తమపై చర్యలు తీసుకునేలోపే పాకిస్థాన్ ఈ స్థాయిలో సన్నద్ధం కావడం చూస్తుంటే,
ఇది కేవలం యాదృచ్ఛికంగా జరుగుతున్న పరిణామం కాదని భారతీయ రక్షణ నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో భారత్ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళుందనేది ఇప్పుడు కీలకంగా మారింది.
మరోవైపు, భారత సైన్యానికి చెందిన మాజీ అధికారులు పాకిస్థాన్‌పై 24 గంటల్లోనే చర్యలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.
ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# మాజీలు జాతీయ జెండా వాడితే కర్ణాటక హైకోర్టు కీలక ఆదేశాలు




**కర్ణాటక:**పదవి పోయిన తర్వాత కూడా ఆ రాజసాన్ని కంటిన్యూ చేయాలని భావించే నేతలు కొందరు ఉంటారు. అలాంటి వారికి నిబంధనలు అస్సలు పట్టవు. అలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలంటూ స్పష్టం చేసింది కర్ణాటక హైకోర్టు. మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు.. జాతీయ జెండా.. చిహ్నం వాడే అంశంపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తరహా ఉదంతాలకు సంబంధించి కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచన చేసింది. ఈ తరహా అంశాలపై కఠిన మార్గదర్శకాల్ని రూపొందించాలని పేర్కొంది. దీనికి సంబంధించిన ఉత్తర్వుల్ని జారీ చేసింది.మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు జాతీయ జెండాను.. చిహ్నాన్ని అనధికారికంగా ఉపయోగించే తీరును ఆపాలని కోరుతూ కర్ణాటక హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఒక ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టారు కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ అంజరియా.. జస్టిస్ ఎం.ఐ. అరుణ్ సభ్యులతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం.పదవిలో లేని నేతలు తమ లెటర్ హెడ్ మీద కానీ.. వాహనాల మీద కానీ జాతీయ చిహ్నాలను ప్రదర్శించటం దురదృష్టకరమని.. తప్పుదారి పట్టించే చర్యగా స్పష్టం చేసింది. ఈ తరహా చర్యలు ప్రజలకు తప్పుడు సందేశాన్ని పంపుతాయని పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తగ్గిన ఉగ్రసంస్థ.. తగ్గని పాక్ ప్రధాని



**న్యూఢిల్లీ :** జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన తాజా వ్యాఖ్యలు.. పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఉగ్రసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ వైఖరిలో వచ్చిన మార్పు ప్రస్తుత పరిస్థితులను మరింత ఆసక్తికరంగా మార్చాయి. ఒకవైపు పాకిస్థాన్ ప్రధాని కశ్మీర్‌ను తమ జీవనాడితో పోల్చుతూ, దాడిపై స్వతంత్ర విచారణకు సిద్ధమని ప్రకటించడం, మరోవైపు దాడికి బాధ్యత వహించినట్లు ప్రకటించుకున్న ఇప్పుడు మాట మార్చడం భిన్నమైన సంకేతాలను పంపుతున్నాయి.- పాకిస్థాన్ ప్రధాని వ్యాఖ్యలు: రెచ్చగొట్టే ప్రయత్నమా?పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ కశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలు భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చడమే కాకుండా, ఉద్రిక్తతలను పెంచే విధంగా ఉన్నాయి. కశ్మీర్‌ను తమ జీవనాడితో పోల్చడం, సింధు నదిపై హక్కులను ప్రస్తావించడం, సైన్యాన్ని అప్రమత్తం చేయడం వంటివి భారతదేశ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే చర్యలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్ దాడి తర్వాత తమపై నిందలు వేస్తున్నారని ఆరోపిస్తూ, స్వతంత్ర విచారణకు పిలుపునివ్వడం ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా కనిపిస్తోంది. దీని ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించి, కశ్మీర్ అంశాన్ని తిరిగి అంతర్జాతీయ వేదికలపైకి తీసుకురావాలనేది వారి ప్రయత్నంగా ఉండవచ్చు. అయితే, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ నుండి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విస్మయానికి గురిచేస్తోంది. వైఖరిలో మార్పు: వెనుక ఉన్న కారణాలు?పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తామే బాధ్యులమని ప్రకటించుకున్న ఆ తర్వాత కొద్ది వ్యవధిలోనే తమ ప్రకటనను వెనక్కి తీసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. మొదట బాధ్యత వహించి, ఆ తర్వాత భారత్ తమ వ్యవస్థలను హ్యాక్ చేసిందని ఆరోపించడం విరుద్ధంగా ఉంది. ఇది ఉగ్రవాదుల మధ్య సమన్వయ లోపాన్ని సూచిస్తుందా? లేక అంతర్జాతీయ ఒత్తిడి లేదా ఇతర కారణాల వల్ల వారు తమ వైఖరిని మార్చుకున్నారా? అనేది స్పష్టంగా తెలియదు. భారత్ రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటివి చేస్తుందని ఆరోపించడం వారి అసలు ఉద్దేశాన్ని కప్పిపుచ్చడానికే అనిపిస్తోంది. ఈ వైఖరి మార్పు ఉగ్రవాదుల బలం తగ్గిందా లేక వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.-భిన్న స్వరాలు - సంక్లిష్ట పరిస్థితులుఒకవైపు పాకిస్థాన్ ప్రధాని కశ్మీర్‌పై దూకుడుగా వ్యాఖ్యానిస్తూ ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నం చేస్తుంటే, మరోవైపు దాడికి బాధ్యత వహించిన ఉగ్రసంస్థ తమ ప్రకటనను వెనక్కి తీసుకోవడం ఈ ప్రాంతంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితిని తెలియజేస్తుంది. పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూనే, బాధ్యతాయుతమైన ప్రకటనలు చేయడం లేదు. వంటి ఉగ్రసంస్థల వైఖరిలో అస్థిరత్వం వారి విశ్వసనీయతను ప్రశ్నించడమే కాకుండా, వారి కార్యకలాపాల వెనుక ఎవరున్నారనే దానిపై మరింత లోతైన విశ్లేషణ అవసరాన్ని సూచిస్తుంది.మొత్తంగా, పాకిస్థాన్ ప్రధాని ,నుండి వచ్చిన ఈ భిన్న స్వరాలు జమ్మూకశ్మీర్ ప్రాంతంలో శాంతి .. స్థిరత్వానికి ఉన్న సవాళ్లను స్పష్టం చేస్తున్నాయి. భారతదేశం ఈ పరిణామాలను నిశితంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# టెక్ మహామహులకు సవాల్ ర్యాంకింగ్స్‌లో కనిపించని ఐటీ దిగ్గజాలు

**హైదరాబాద్:**2025 బ్లైండ్ రిపోర్ట్ ర్యాంకింగ్స్ వచ్చేశాయ్. కొన్ని కంపెనీల్లో పనిచేసేవాళ్ల అభిప్రాయాలు, వాళ్ల అనుభవాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇండియాలో పనిచేయడానికి మంచి కంపెనీలేవో, బాగాలేని కంపెనీలేవో ర్యాంకులు ఇచ్చారు. కానీ అసలు విషయం ఏంటంటే.. మన పెద్ద నాలుగు ఐటీ కంపెనీలు - టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో ఈ లిస్టుల్లో ఎక్కడా కనిపించట్లేదు.టీసీఎస్, ఇన్ఫోసిస్ అంటే ఒక స్టెబిలిటీ, జాబ్ సెక్యూరిటీ, కెరీర్ బాగా ఎదుగుతుంది అని పేరుంది. కానీ ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తది, ఏదన్నా పని తొందరగా అవ్వాలంటే చాలా ప్రాసెస్ ఉంటది. పెద్ద పెద్ద ఆఫీసర్లు ఉంటారు.. ఇవన్నీ కొత్తగా ఆలోచించేవాళ్లకు నచ్చకపోవచ్చు. అందుకేమో ఈ కంపెనీలు మంచి లిస్టులోనూ లేవు, చెడ్డ లిస్టులోనూ లేవు. ఈ రెండు కంపెనీల్లో ట్రైనింగ్ ఇస్తారు. స్కిల్స్ పెంచుకోవడానికి హెల్ప్ చేస్తారు. కానీ క్లయింట్లతో డైరెక్ట్‌గా పనిచేసేవాళ్లకు




మాత్రం బాగా ఒత్తిడి ఉంటది.అలాగే హెచ్‌సీఎల్, విప్రో కూడా టెక్నాలజీలో బాగానే ముందుకెళ్తున్నాయి కానీ పాతకాలం నాటి మేనేజ్‌మెంట్ స్టైల్ ఇంకా వదలట్లేదు. హెచ్‌సీఎల్‌లో అయితే ఆఫీస్ కల్చర్ పెద్దగా మారదు అని అంటారు. విప్రోలో మేనేజ్‌మెంట్ సరిగ్గా ఉండదని కొంత మంది అంటారు. ఈ కంపెనీల్లో జీతాలు మాత్రం బాగానే ఇస్తారు. కెరీర్లో ఎదిగేందుకు అవకాశాలు కూడా బాగుంటాయ్. కానీ పనిచేసేవాళ్లు అంత హ్యాపీగా లేరు అనిపిస్తుంది. అందుకేమో ఈ కంపెనీలు ర్యాంకింగ్స్‌లో కనిపించలేదు.ఈ కంపెనీల్లో చాలామంది పనిచేస్తారు కదా. బహుశా చాలామందికి యావరేజ్‌గా అనిపిస్తుందేమో. అదే అమెజాన్, అట్లాసియన్, ఐబీఎం లాంటి కంపెనీల్లో పని చేసేవాళ్లకి అయితే బాగా మంచిగానో లేకపోతే బాగా బాగా లేదనో అనిపిస్తది కాబట్టి వాళ్లు ర్యాంకింగ్స్‌లో ముం దున్నారు.ఇంకా ముందుకెళ్లాలంటే టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో వాళ్ల ఆఫీస్ కల్చర్‌ని, మేనేజ్‌మెంట్ స్టైల్‌ని మార్చుకోవాలి. టెక్ ఇండస్ట్రీలో పోటీ బాగా పెరిగిపోతుంది. పనిచేసేవాళ్లకి మంచి లైఫ్ బ్యాలెన్స్ ఉండాలి. ఇప్పుడున్న ట్రెం డ్‌కి తగ్గట్టుగా ఆఫీసులు ఉండాలి. అప్పుడే మంచి టాలెంట్‌ని పట్టుకోగలుగుతారు.

# సింధూలో భారతీయుల రక్తం పారుతుంది భుట్టో వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** పహల్గాం దాడిపై భారత్ తీవ్ర ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. నిరాయుధులైన పర్యాటకులపై ఉగ్రమూకలు కాల్పులు జరిపి 26 మందిని చంపిన ఘటన వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని భారత్ బలంగా నమ్ముతుంది. ఈ సమయంలో.. పాకిస్థాన్ కు దౌత్యపరమైన షాకులిచ్చింది. అందులో ఒకటి.. సింధూ నదీజలాల ఒప్పందం సస్పెండ్ చేయడం!ఇలా సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంపై పాక్ రగిలిపోతుంది. సింధూ నదీ జలాలు లేకపోతే పాక్ లో చాలా మంది ప్రజలకు తాగు నీరు ఉండదు, మెజారిటీ రైతులకు సాగు నీరు ఉండదు, సుమారు 24% జల విద్యుత్ ఉత్పత్తికి షాక్ తప్పదు. దీంతో... పాక్ పిచ్చెక్కిపోతుంది. ఈ సమయంలో బిలావల్ భుట్టో జర్దారీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అవును... పహల్గాం దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని బలంగా భావిస్తున్న భారత్.. త్వరలో ఊహించని రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించింది. ఈ సమయంలో ప్రపంచ దేశాల మద్దతు కూడగడుతోంది. మరోపక్క దౌత్యపరమైన షాకిస్తూ.. సింధూ నదీ జలాల ఒప్పందన్ని రద్దు చెసింది. దీనిపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చీఫ్ బిలావల్ భుట్టో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... పహల్గాం దుర్ఘటనకు పాకిస్థాన్ ను దోషిని చేస్తున్నారని.. వారి నిస్సహాయను కప్పిపుచ్చుకోవడానికి పాకిస్థాన్ ను నిందిస్తున్నారని అన్నారు. అందువల్లే.. సింధూ నదీ జలాలను నిలిపేశారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. సింధు నాగరికతకు పాక్ నిజమైన సంరక్షకుడని.. “మా నీరు లేదా వారి రక్తం దాని గుండా ప్రవహిస్తుంది” అని అన్నారు.ఈ సందర్భంగా... సింధూ నది తమదని.. అది తమదే అవుతుందని.. తమ నీరు దాని గుండా ప్రవహిస్తుందని.. లేదంటే, వారి రక్తం ప్రవహిస్తుందని భుట్టో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అన్నారు.మరోపక్క జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన పాశవిక ఉగ్రదాడి వెనుక తమ హస్తం ఉందంటూ భారత ప్రభుత్వం చేస్తోన్న ఆరోపణలను పాకిస్థాన్ తోసిపుచ్చింది. ఈ ఉగ్ర ఘటనను తమ దేశానికి ముడిపెట్టడం ఆమోదించింది.

# అతడు ఒక ఉగ్రవాదియే ఆసిఫ్ ఫౌజీ నేపథ్యం ఇదీ

**జమ్మూకశ్మీర్ :**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్ర దాడి, దాని అనంతర పరిణామాలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ దాడిలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న ముగ్గురు ఉగ్రవాదుల ఊహాచిత్రాలను భద్రతా దళాలు విడుదల చేయడంతో దర్యాప్తు వేగవంతమైంది. వారిలో ఒకరైన ఆసిఫ్ ఫౌజీ అలియాస్ ఆసిఫ్ షేక్ సోదరి ఇచ్చిన వాంగ్మూలం, భద్రతా దళాల తదుపరి చర్యలు ఈ ఘటనకు సంబంధించిన పలు కోణాలను వెలుగులోకి తెస్తున్నాయి.-ఉగ్రవాది సోదరి వాంగ్మూలం - మానవీయ కోణం:ఆసిఫ్ ఫౌజీ సోదరి బయటపెట్టిన వివరాలు ఈ ఘర్షణలో ఇరుక్కున్న కుటుంబాల దయనీయ పరిస్థితిని కళ్ళకు కడుతున్నాయి. తన సోదరుడు ‘ముజాహిద్దీన్’ అని ఆమె పేర్కొనడం గమనార్హం. ఈ పదాన్ని కొందరు మతపరమైన పోరాట యోధుడిగా భావిస్తే, భద్రతా దళాలు అతన్ని ఉగ్రవాదిగా గుర్తించాయి. ఈ రెండు విభిన్న కోణాల మధ్య చిక్కుకున్న కుటుంబం పరిస్థితి ఆమె మాటల్లో స్పష్టమైంది. తన మరో సోదరుడు జైలులో ఉన్నాడని, త్రాల్‌లోని తమ ఇల్లు పేల్చివేయడంతో బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందుతున్నామని ఆమె తెలపడం వారి నిస్సహాయతను తెలియజేస్తుంది.దాడి గురించి తెలిశాక స్వగ్రామానికి తిరిగి వచ్చానని, అయితే అప్పటికే తల్లిదండ్రులు, ఇద్దరు చెల్లెళ్లు కనిపించకుండా పోయారని, భద్రతా దళాలు వారిని అదుపులోకి తీసుకొని ఉంటాయని అనుమానం వ్యక్తం



చేసింది. ఇది ఉగ్రవాదుల చర్యలకు వారి కుటుంబాలు ఎలా మూల్యం చెల్లిస్తున్నాయో చూపిస్తుంది. తన సోదరుడు ఇంతటి దారుణానికి పాల్పడతాడని ఊహించలేదని, తమ కుటుంబానికి ఈ దాడి గురించి తెలియదని ఆమె గట్టిగా చెప్పడం, ఉగ్రవాదుల కార్యకలాపాలు కుటుంబ సభ్యులకు కూడా గుప్తంగా ఉండవచ్చనే లేదా వారు భయం వల్ల నిజం చెప్పలేని పరిస్థితిలో ఉండవచ్చనే సందేహాలకు తావిస్తుంది.
- భద్రతా దళాల చర్యలు - దర్యాప్తు వేగం:పహల్గాం దాడి తర్వాత భద్రతా దళాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తాలా వంటి ఉగ్రవాదుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే త్రాల్‌లోని ఆసిఫ్ ఫౌజీ (ఆసిఫ్ షేక్), ఆదిల్ థోకర్ (ఆదిల్ గురి) ఇళ్లల్లో సోదాలు జరుపుతున్నప్పుడు అమర్చిన ఐఈడీలు పేలడం తీవ్రతను సూచిస్తుంది. ఉగ్రవాదులు తమ నివాసాలను సైతం పేలుడు పదార్థాలతో మారుస్తున్నారని, ఇది భద్రతా సిబ్బందికి ఎంత ప్రమాదకరమో తెలియజేస్తుంది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో భద్రతా సిబ్బంది క్షేమంగా తప్పించుకున్నారు. అనంతరం భద్రతా కారణాల దృష్ట్యా లేదా ఉగ్రవాదుల సాక్ష్యాలను నిర్మూలించడంలో భాగంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చివేయడం దర్యాప్తులో కఠినమైన చర్యలకు నిదర్శనం. వంటి సంస్థలు స్థానిక యువతను రిక్రూట్ చేసుకుని, వారి ఇళ్లను ఆశ్రయం కోసం, పేలుడు పదార్థాల నిల్వ కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది స్థానిక ప్రజలను కూడా ఈ సంఘర్షణలోకి లాగుతోంది. ఉగ్రవాదుల ఆచూకీ గురించి కుటుంబ సభ్యులను ప్రశ్నించడం అనివార్యం అయినప్పటికీ, వారు నిజం చెప్పే పరిస్థితిలో ఉన్నారా లేదా భయం వల్ల దాచిపెడుతున్నారా అనేది దర్యాప్తు సంస్థలకు సవాలు. జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న క్లిష్టమైన భద్రతా పరిస్థితులను, ఉగ్రవాదం సమాజంపై చూపుతున్న ప్రభావాన్ని, భద్రతా దళాలు ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# మహీంద్రా సంస్థకు హైదరాబాద్ కమిషన్ ఫైన్




**హైదరాబాద్:**వాహనాల్ని అమ్మే వేళలో షోరూంకు చెందిన వారు చెప్పే మాటలకు.. వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసం అప్పుడప్పుడు ఉంటూ ఉంటుంది. అయితే.. ఈ తేడా కొద్ది మొత్తంలో అయితే ఫర్లేదు. అందుకు భిన్నంగా పరిస్థితులు చోటు చేసుకుంటే.. వినియోగదారుల కమిషన్ అండగా నిలుస్తుందన్న విషయం తాజాగా మరోసారి నిరూపితమైంది. మైలేజీ విషయంలో వినియోగదారుడికి సదరు కార్ల షోరూం.. కార్ల సంస్థ చెప్పిన దానికి.. వాస్తవానికి మధ్య వ్యత్యాసం భారీగా ఉండటంపై హైదరాబాద్ వినియోగదారుల హక్కుల కమిషన్ స్పందించటమే కాదు.. ఫైన్ షాకిచ్చింది. అసలేం జరిగిందంటే..బల్కంపేటకు చెందిన సతీష్ కుమార్ తాడ్ బండ్ లోని నియాన్ మోటార్స్ లో 2023 మార్చిలో ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును రూ.19.63 లక్షలకు కొనుగోలు చేశారు. సంప్రదింపుల సమయంలో 100 శాతం ఛార్జింగ్ తో 456 కిలోమీటర్లు తిరుగుతుందని.. 80 శాతం ఛార్జింగ్ తో 364కి.మీ. తిరుగుతుందని తెలిపారు. అయితే.. షోరూంలో చెప్పిన దానికి భిన్నంగా 240కిలోమీటర్లు కూడా మైలేజీ రాకపోవటంతో నియాన్ మోటార్స్ ను సంప్రదించారు. దీంతో షోరూంను సంప్రదించగా.. వారు సర్వీసుకు పంపారు. అయినా కూడా మైలేజీ కిలోమీటర్ కూడా పెరగలేదు. దీంతో.. తనకు ఎక్ఛేంజ్ లో మరో వాహనాన్ని ఇవ్వాలని కోరారు. అందుకు షోరూం ససేమిరా అంది. దీంతో.. బాధితుడు వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించారు. ప్రతివాద సంస్థలు కంప్లైంట్ చేసిన వినియోగదారుడి ఆరోపణల్ని ఖండించింది. దీంతో టెస్ట్ డ్రైవ్ లో 11 శాతం బ్యాటరీ ఖర్చుతో 23.7కి.మీ. వచ్చినట్లుగా రిపోర్టు వెల్లడించింది. దీంతో.. ఫిర్యాదుదారుడి కంప్లైంట్ పై స్పందించిన కమిషన్ కార్ల తయారీ సంస్థను.. షోరూంకు ఫైన్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కంప్లైంట్ చేసిన వ్యక్తి మానసిక వేదనను పరిగణలోకి తీసుకొని రూ.5 లక్షల పరిహారం.. కేసు ఖర్చుల కోసం రూ.10 వేలు చెల్లించాలని స్పష్టం చేసింది. తీర్పు వెలువడిన నాటి నుంచి ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## పాక్ డీఎన్ఏ లో టెర్రరిజం ఈ ఆర్మీ అధికారి సంజ్ఞ నిజం



**లండన్** :పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను దారుణంగా చంపడంపై ప్రపంచ వ్యాప్తంగా పాకిస్తాన్ పై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు దేశాధినేతలు భారత్ కు మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలో.. లండన్ లో పాక్ హైకమిషన్ వెలుపల భారతీయ సమాజం తీవ్ర నిరసన చేపట్టింది. ఈ సమయంలో ఓ పాక్ ఆర్మీ అధికారి సంజ్ఞ పై తీవ్ర విమర్శలు వెల్లివెత్తుతున్నాయి.అవును... పహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను చంపిన ఘటన విషయంలో పాక్ పై ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో లండన్ లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలువపల భారతీయ సమాజ సభ్యులు తీవ్ర నిరసన చేపట్టారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన పాశవిక దాడిని నిరసనకారులు ఖండించారు. ఈ సమయంలో అక్కడ ఉద్రిక్తత సృష్టించింది.ఈ సందర్భంగా అక్కడున్న భారతీయులు జాతీయ జెండాలు, బ్యానర్లు, ప్లకార్డులతో పాక్ హైకమిషన్ వద్దకు వచ్చారు. అమాయకుల మరణం పట్ల నిరసనకారులు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా... ‘నేను హిందువుని’ అని రాసిన కార్డులు పట్టుకుని.. ‘భారత్ మాతా కీ జై’, ‘పాకిస్థాన్ డౌన్ డౌన్’ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా స్పందించిన నిరసనకారులు.. పాకిస్థాన్ ఒక ఉగ్రవాద కర్మాగారాన్ని నడుపుతోందని.. అందుకే పహల్గాంలో 26 మంది మరణించారని అన్నారు. ఈ సమయంలో అక్కడకు చేరుకున్న పాకిస్తానీయులు..
నిరసనకారుల ముందుకు వచ్చి భారత్ కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే నినాదాలు చేశారు. దీంతో.. లండన్ పోలీసులు జోక్యం చేసుకున్నారు.ఈ సమయంలోనే పాకిస్థాన్ ఆర్మీ అధికారి తైమూర్ రహత్ రెచ్చిపోయారు. పాక్ హైకమిషన్ ముందు నిరసన తెలుపుతున్న భారతీయులవైపు చూస్తూ “మీ గొంతు కోస్తా” అని సంజ్ఞలు చేస్తూ వార్నింగ్ ఇచ్చారు. ఓ అధికారి ఇలా రెచ్చిపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే... పాకిస్థాన్ డీ.ఎన్.ఏ లోనే టెర్రరిజం ఉందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

# వణికిపోతున్న పాక్ మీడియా



**న్యూఢిల్లీ :** భారత యుద్ధ సన్నద్ధతపై సోషల్ మీడియాలో వస్తున్న పలు కథనాలను హైలైట్ చేస్తూ పాకిస్థాన్ టెలివిజన్ ఛానెళ్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కశ్మీర్ లోయలో భారత్ అత్యాధునిక ఆయుధ సాంకేతికతపై పనిచేస్తోందని, ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసా ద్‌కు చెందిన 25 మంది నిపుణులతో కలిసి భారత్ ఈ కార్యక్రమాలు చేపడుతోందని పాక్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇవి దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి.సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలో ఉన్న వీడియోలను ఉటంకిస్తూ భారత్ పాకిస్థాన్‌లో భారీ విధ్వంసం సృష్టించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని పాక్ టీవీ ఛానెళ్లు పేర్కొంటున్నాయి. ఇందులో భాగంగానే కశ్మీర్‌లో ‘ఐరన్ డోమ్’ రక్షణ వ్యవస్థను కూడా క్రియాశీలం చేసిందని కథనాలను ప్రసారం చేస్తున్నాయి. ఈ వార్తల వీడియోలు పాకిస్థాన్‌లో వైరల్ అవుతున్నాయి.ఈ కథనాల ప్రకారం.. భారత్ - ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారం పాకిస్థాన్‌కు ఆందోళన కలిగించే అంశంగా మారింది. మొసాద్ ఏజెంట్ల కశ్మీర్ పర్యటన.. అత్యాధునిక ఆయుధాల అభివృద్ధి గురించిన ప్రస్తావనలు పాక్ భద్రతా వర్గాలలోనూ, ప్రజలలోనూ భయాందోళనలు సృష్టిస్తున్నట్లు తెలుస్తోంది. కశ్మీర్ నుంచి పాక్‌పై దాడికి భారత్ సిద్ధమవుతోందన్న ప్రచారాన్ని ఈ కథనాలు బలప రుస్తు న్నాయి.అయితే పాక్ మీడియాలో వస్తున్న ఈ నిర్దిష్ట కథనాల ప్రామాణికతపై స్వతంత్రంగా ధృవీ కరణ లభించలేదు. ఇవి ఎక్కువగా సోషల్ మీడియా ఆధారిత వార్తలుగా కనిపిస్తున్నాయి. అయి నప్పటికీ భారత్ వైపు నుంచి ఏదైనా సైనిక చర్య ఉండవచ్చన్న పాకిస్థాన్‌లోని ఆం దోళనను, ముఖ్యంగా కశ్మీర్‌లోని పరిణామాలపై వారి సున్నితత్వాన్ని ఈ వార్తలు ప్రతి బింబి స్తున్నాయి.భారత్ తన రక్షణ సామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో పాకిస్థాన్ మీ డియాలో ఇలాంటి కథనాలు రావడం సరిహద్దుల్లో నెలకొన్న అద్దం పడుతోంది.

## పాక్ పౌరులకు జారీ చేసిన 3 వీసాలు మినహా మిగిలినవి రద్దు



**పాకిస్థాన్** :ఉగ్రదాడి నేపథ్యంలో.. దీనికి మూలాలు దాయాది పాకిస్థాన్ తో ఉన్నట్లుగా స్పష్టమైన ఆధారాలు లభిస్తున్నవ వేళలో.. ఆ దేశంతో ఉన్న సంబంధాలు తెంచుకునేందుకు భారత్ సిద్ధమైంది. అంతేకాదు.. ఉగ్రదాడికి పాల్పడిన వారికి అండగా నిలుస్తున్న పాక్ కు దిమ్మ తిరిగే షాకులు ఇచ్చే ప్రక్రియను భారత సర్కారు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా పాకిస్థాన్ జాతీయులకు ఇచ్చిన 14 రకాలు కేటగిరీల వీసాల్ని రద్దు చేసినట్లుగా కేంద్ర హోంశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే.అయితే.. పాక్ జాతీయులకు జారీ చేసే వీసాల్ని రద్దు చేసినప్పటికి.. మూడు కేటగిరీల వీసాలను మాత్రం రద్దు చేయలేదు. దీంతో.. ఈ మూడు వీసా విభాగాలకు చెందిన వారు మాత్రం భారత్ లో ఉండొచ్చు. ఇంతకూ ఈ మూడు కేటగిరీలు ఏమంటే.. దీర్ఘకాలిక వీసా.. దౌత్య వీసా.. అధికారిక వీసాలు ఉన్న వారికి మాత్రం మినహాయింపులు ఇచ్చారు.సార్క్ వీసాలు ఉన్న వారంతా ఈ రోజు(శనివారం)తో పాకిస్థాన్ కు తిరిగి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఇందులో బిజినెస్.. ఫిలిం.. జర్నలిస్టు.. ట్రాన్సిట్.. విద్యార్థి.. గ్రూపు టూరిస్టు లాంటి వీసాలు పొందిన వారంతా భారత్ ను విడిచి పెట్టి వెళ్లిపోవాల్సి ఉంటుంది. అంతేకాదు పాకిస్థాన్ లోని మైనార్టీలకు జారీ చేసిన గ్రూపు టూరిస్టు వీసాల్ని సైతం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మెడికల్ వీసాలపై భారత్ కు వచ్చిన వారు మాత్రం ఈనెల 29న తిరిగి వారి దేశానికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి నిఘా వర్గాలు ఇప్పటికే దేశంలో ఉన్న పాకిస్థానీయులకు సంబంధించిన వివరాల్ని సేకరిస్తున్నారు.

# ఏపీ మద్యం స్కాంలో అనూహ్య పరిణామం



**అమరావతి :** ఏపీ మద్యం కుంభకోణం దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. ఆయనను విజయవాడలోని అవినీతి నిరోధక విభాగం ప్రత్యేక న్యాయస్థానం సమక్షానికి ప్రవేశపెట్టగా మే 6వ తేది వరకు అంటే 14 రోజుల పాటు రిమాండ్ పడింది.ఈ కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డి ఏ1గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన ఇదివరకే అరెస్ట్ అయ్యారు. అలాగే ఏ8గా ఉన్న రాజ్ కసిరెడ్డి తోడల్లుడు చాణక్య కూడా అరెస్ట్ అయ్యారు. ఇదే కేసులో తాజాగా ఏ6 గా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. విజయవాడకు తీసుకొచ్చారు.ప్రొసీజర్ ప్రకారం ఆయనకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. వాదోపవాదాలను విన్న తరువాత న్యాయమూర్తి సిట్ అరెస్ట్‌ను సమర్థించారు. సజ్జల శ్రీధర్ రెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీనితో సిట్ అధికారులు ఆయనను జిల్లా జైలుకు తరలించారు.

## హైదరాబాద్ విడిచి వెళ్లాల్సిందే.. పాకిస్థానీలకు నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 26:** నగరంలో ఉన్న నలుగురు పాకిస్థానీలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రేపటి (ఆదివారం)లోగా హైదరాబాద్‌ను విడిచి వెళ్లాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ నలుగురు షార్ట్ టర్మ్ వీసా (ఎస్‌టీవీ) హోల్డర్స్‌గా ఉన్నట్లు గుర్తించారు. అలాగే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో కలిపి మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసా మినహాయిస్తే మిగతా అందరికీ లాంగ్ టర్మ్ వీసాలు ఉన్నట్టు తెలుస్తోంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే.దీంతో షార్ట్ టర్మ్ వీసా కలిగిన నలుగురు పాకిస్థానీలకు హైదరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# కొత్త ఫ్రెండ్స్ తో ఇందిరమ్మ ఐడియా రిపీట్



**అమరావతి** :వైసీపీ ఎంపీ పదవికీ, రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన విజయసాయిరెడ్డి ఇప్పుడు రోజుకో రకంగా వార్తల్లో నిలుస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంపై సంచలన విషయాలు బయటపెట్టిన సాయిరెడ్డి.. ఇప్పుడు కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిపై స్పందించారు. ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ఓ కీలక సలహా ఇచ్చారు. పాకిస్తాన్ పీచమణచాలంటే కేంద్రం ఏం చేయాలో సాయిరెడ్డి చెప్పేశారు.భారత్ లో సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ తీరును తప్పుబడుతూ వైసీపీ మాజీ ఎంపీ సాయిరెడ్డి ఇవాళ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఆయన.. ఒసామా బిన్ లాడెన్ ఎక్కడ దొరికాడు? దావూద్ ఇబ్రహీం ఎక్కడ నివసిస్తున్నాడు? మసూద్ అజార్ ఎక్కడ దాక్కున్నాడు? ఒకే సమాధానం పాకిస్తాన్ అని సాయిరెడ్డి తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉగ్రవాద ఎగుమతిదారు పాకిస్తాన్ అన్నారు.దీనికి విరుగుడుగా భారత్ ఏం చేయాలో సాయిరెడ్డి సలహా ఇచ్చారు. భారతదేశం పష్టున్ మరియు బలూచ్ ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని సాయిరెడ్డి కోరారు. అలాగే పాకిస్తాన్ నుండి పుట్టిన కొత్త దేశాలతో 1971ని పునరావృతం చేయాలంటూ కేంద్రానికి సూచించారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ పై 1971 తరహాలోనే మరోసారి యుద్ధం చేయాలంటూ దేశంలో డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సాయిరెడ్డి కూడా అదే డిమాండ్ వినిపించారు.1971లో పాకిస్తాన్ పై వీరోచితంగా యుద్ధం చేసిన భారత సేనలు..
ఆ దేశంలోని తూర్పు భాగాన్ని వేరు చేసి బంగ్లాదేశ్ గా ఏర్పాటు చేశాయి. అప్పట్లో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిన ఈ యుద్ధం చరిత్రలో నిలిచిపోయింది. ఇప్పుడు దాన్నేకొత్త మిత్రులైన పష్తూన్ ( పాక్-ఆఫ్ఘన్ సరిహద్దుల్లో ఉన్న గిరిజనులు), బలోచ్ (పాకిస్తాన్ గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు)తో కలిసి రిపీట్ చేయాలని సాయిరెడ్డి కోరుతున్నారు. సాయిరెడ్డి డిమాండ్ పై కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## బోరుగడ్డ అనిల్ కు సుప్రీంకోర్టు షాక్ బెయిల్ పై కీలక ఆదేశం




**అమరావతి** :ఏపీలో వైసీపీ సానుభూతిపరుడు, ఆ పార్టీ అధికారంలో ఉండగా కూటమి పార్టీల నేతలపై తీవ్ర స్థాయిలో రెచ్చిపోయిన బోరుగడ్డ అనిల్ కుమార్ కు ఇప్పుడు వరుస ఎదురుదెబ్బలు తప్పడం లేదు. గతంలో తన తల్లికి అనారోగ్యం పేరుతో బెయిల్ తీసుకున్న బోరుగడ్డ అనిల్ కుమార్ దాని పొడిగింపు కోసం కోర్టుకు సమర్పించిన సర్టిఫికెట్ అంటూ పోలీసులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయన పెట్టుకున్న కొత్త బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టు ఎటూ తేల్చడం లేదు. దీనిపై బోరుగడ్డ సుప్రీంను ఆశ్రయించారు.తన బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపేలా ఏపీ హైకోర్టుకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బోరుగడ్డ అనిల్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇవాళ విచారణ జరిపింది. అయితే ఈ వ్యవహారంలో హైకోర్టుకు ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు బోరుగడ్డకు తేల్చిచెప్పేసింది. నకిలీ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగించుకున్న వ్యవహారం తేలే వరకూ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వలేమని సుప్రీంకోర్టు తెలిపింది. దీంతో బోరుగడ్డకు షాక్ తప్పలేదు.బోరుగడ్డ అనిల్ సమర్పించిన నకిలీ ధృవపత్రాల ఆధారంగా బెయిల్ ఇచ్చారా లేదా అన్న విషయం తేలకుండా రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపితే ఆ ప్రభావం దీని మీద పడుతుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తెలిపారు. అందుకే ఆ ధృవపత్రాలపై హైకోర్టు నివేదిక కోరినట్లు వెల్లడించారు. అయితే చివరిగా బోరుగడ్డ బెయిల్ పిటిషన్ పై సాధ్యమైనంత త్వరగా విచారణ జరిపి నిర్ణయం ప్రకటించాలని మాత్రం మరో జడ్జి జస్టిస్ నాగరత్న ఏపీ హైకోర్టును ఆదేశించారు. దీంతో త్వరలో బోరుగడ్డ బెయిల్ వ్యవహారంపై ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వైసీపీ మాజీ ఎంపీకి బిగ్ షాక్.. ఆస్తుల వేలం



**అమరావతి** :వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు బిగ్ షాక్ తగిలింది. ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రేణుక, ఆమె భర్త నీలకంఠం రూ.310 కోట్లు అప్పు తీసుకున్నారు. అయితే ఇప్పుడు ఆ లోన్ తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ సిద్దమైంది. ఇప్పటికే రెండు సార్లు వేలం వేయగా.. ఇప్పుడు మూడోసారి కూడా వేలం వేయబోతుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రజాప్రతినిధి అయ్యి ఉండి ఈ తరహా ఘటనలో ఆమె పేరు వినిపిస్తుండడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.లోన్ వివరాలు..2018లో 15 ఏళ్ల కాలానికి గాను.. మాజీ ఎంపీ రేణుక, ఆమె భర్త నీలకంఠం కలిసి రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. ఈ రుణాన్ని బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు వినియోగించారు. ఐదేళ్ల క్రితం వరకు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించారు. మొత్తం రూ. 40 కోట్ల వరకు తిరిగి చెల్లించారు.

## తిరుమల శ్రీవారి సేవకుల వ్యవస్థలో భారీ మార్పులు



**తిరుమల:**తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తోన్న సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. శ్రీవారి సేవలకు వ్యవస్థ, వారి పనితీరుపై టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలు- ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాల నుంచి శ్రీవారి సేవ చేయడానికి సేవకులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని, వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.మెడికల్, ఇంజినీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా ఐటీ అప్లికేషన్‌లో అవసరమైన మార్పులు చేయాలని ఈవో ఆదేశించారు.శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి ఇప్పటికే అభిప్రాయాలను సేకరించామని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు.

## ప్రయాణికుడికి అస్వస్థత.. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్




**హైదరాబాద్, ఏప్రిల్ 26:** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (శంషాబాద్ ఎయిర్‌పోర్టు) విమానం అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వారణాసి నుంచి బెంగళూరు వెళ్తున్న ఇండిగో విమానంశంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీగా ల్యాండ్ అయ్యింది. వారణాసి నుంచి విమానం బయలుదేరిన కొద్దిసేపటికి అందులో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే ఈ విషయాన్ని విమాన సిబ్బంది పైలెట్‌కు సమాచారం అందించారు. దీంతో పైలెట్ హుటాహుటిన విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి దారి మళ్లించారు. విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశాడు పైలెట్. అయితే ముందుగానే ఎయిర్‌పోర్టు సిబ్బందికి ప్రయాణికుడి గురించి సమాచారం అందించడంతో అంబులెన్స్‌తో సిద్ధంగా ఉన్నారు.

# భార్యను కలవడానికి వచ్చి హైదరాబాద్ లో పాకిస్తానీ అరెస్ట్



**హైదరాబాద్** :హైదరాబాద్లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ కు చెందిన మహమ్మద్ ఫయాజ్ అనే వ్యక్తి తన భార్యను కలవడానికి నగరానికి వచ్చి అరెస్ట్ అయ్యాడు. ప్రస్తుత ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉన్న సున్నితమైన పరిస్థితుల నేపథ్యంలో ఈ సంఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది.తాజా నివేదికల ప్రకారం.., మహమ్మద్ ఫయాజ్ దుబాయ్ లో ఉద్యోగం చేస్తున్నాడు. అతడి భార్య హైదరాబాద్ లో ఆమె తన తల్లిదండ్రుల వద్ద ఉంది. ఆ యువతికి ప్రెగ్నెన్సీ కావడంతో ఆమెను కలవడానికి ఫయాజ్ చట్టవిరుద్ధంగా నేపాల్ మీదుగా భారతదేశంలోకి ప్రవేశించాడు. అతడి వద్ద ఎటువంటి సరైన వీసా లేదా పత్రాలు లేవు. హైదరాబాద్ కు వచ్చిన ఫయాజ్ ఇక్కడి మహిళను వివాహం చేసుకున్నట్లు సమాచారం. అయితే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ , తెలంగాణ డీజీపీ ఆదేశాల మేరకు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులను గుర్తించి, వారిని వెనక్కి పంపే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు మహమ్మద్ ఫయాజ్ ను అదుపులోకి తీసుకున్నారు. వీసా లేకుండా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించినందుకు అతడిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫయాజ్ దుబాయ్ లో పని చేస్తున్నట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది.కాగా హైదరాబాద్ లో దాదాపు 208 మంది పాకిస్తానీయులు ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. సరైన పత్రాలు లేని వారందరూ వెంటనే దేశం విడిచి వెళ్లాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలోనే మహమ్మద్ ఫయాజ్ అరెస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది.దేశంలో భద్రతాపరమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్రమ వలసలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ఈ సంఘటన రెండు దేశాల మధ్య సంబంధాల ప్రస్తుత స్థితిని, భద్రతాపరమైన ఆందోళనలను మరోసారి హైలైట్ చేసింది. హైదరాబాద్ లో అధికారులు తెలిపారు.

# తెలంగాణకు చల్లని కబురు ఈ జిల్లాలకు హెచ్చరిక



**హైదరాబాద్** :తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. హైదరాబాద్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. అయితే, తాజాగా, వాతావరణ శాఖ మరోసారి చల్లని కబురు చెప్పింది. రానున్న రెండు రోజులు ఎండలతోపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శని, ఆదివారా(ఏప్రిల్ 26, 27)ల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.శనివారంనాడు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈదురు గాలులు కూడా వీస్తాయని, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. దీంతో ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలతోపాటు పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది.ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు కూడా వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో వర్షాలతోపాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అప్రమత్తం చేసింది.మరోవైపు, హైదరాబాద్ నగరంతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో కూడా రెండు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రతమత్తంగా ఉండాలని సూచించింది.అయితే, శనివారనాడు సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, వరంగల్ జిల్లాలు మినహా ఇతర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.40 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఆయా జిల్లాల్లో నమోదవుతాయని తెలిపింది. ఇక, శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షాలు శాఖ పేర్కొంది.

# కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు..



**కాళేశ్వరం** :కాళేశ్వరం ఈఎన్సీ హరిరామ్ కి ఏసీబీ అధికారులు ఊహించని షాక్ ఇచ్చారు. హైదరాబాద్ లోని షేక్‌పేట ఆదిత్య టవర్స్‌లోని ఆయన నివాసంలో.. తెల్లవారుజాము నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఈ మెరుపు సోదాలు చేపట్టినట్టు సమాచారం. హరిరామ్ నివాసంతో పాటు మొత్తం 14 చోట్ల రెయిడ్స్ కొనసాగుతోన్నాయి. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.ఏసీబీ సోదాల్లో భాగంగా హరిరామ్ పేరిట భారీగా ఆస్తుల ఉన్నట్లుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్‌లో 30 ఎకరాల భూమి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 3 బ్యాంక్ లాకర్లు ఉన్నట్లుగా అధికారులు తేల్చారు. ప్రస్తుతం హరిరామ్ కాళేశ్వరం కార్పొరేషన్ ఎండీగా, గజ్వేల్ ప్రాంత ఈఎన్సీగా పనిచేస్తున్నారు. గతంలో కాళేశ్వరం అనుమతులు, డిజైన్లు, రుణాల సమీకరణలోనూ ఆయన అత్యంత కీలకంగా వ్యహరించారు.మరోవైపు కాళేశ్వరం కమిషన్ విచారణ తుది దశకు చేరుకున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అంతకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అవకతవకలపై గతేడాది సెప్టెంబర్ 27న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ హరిరామ్‌ను విచారించింది. ఆయనకు 90కి పైగా ప్రశ్నలను సంధించగా, కాళేశ్వరం కార్పొరేషన్ ఆర్థిక అంశాలపై సైతం కమిషన్ ఆరా తీసింది. కార్పొరేషన్ ద్వారా బ్యాంకులకు రూ.29,737 కోట్లు వరకు తిరిగి చెల్లించినట్లుగా ఆయన విచారణలో తెలిపారు.అంతే కాకుండా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల్లో రూ.64 వేల కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించామని పేర్కొన్నారు. ఇక కార్పొరేషన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లను కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. ఇక హరిరామ్ భార్య అనిత సైతం నీటిపారుదల శాఖలో డిప్యూటీ ఈఎన్సీగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె ప్రస్తుతం వాలంటరీ డైరెక్టర్ జనరల్ బాధ్యతల్లో కొనసాగుతున్నారు.

# మీ పెత్తనం ఏంటి గంటా విష్ణు కుమార్ రాజు మధ్య మాటల యుద్ధం



**అమరావతి** :ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కూటమి పార్టీల మధ్య విభేదాలు బహిరంగంగా బయటపడుతుండడం సర్వత్రా హాట్ టాపిక్ గా మారుతోంది. ఇప్పటివరకు టీడీపీ-జనసేన మధ్య స్థానిక స్థాయిలో కొన్ని విభేదాలు నమోదవ్వగా.. ఇప్పుడు బీజేపీ నేతలతో కూడా టీడీపీ నేతల మధ్య కలహాలు తెరపైకి వచ్చాయి. బహిరంగంగా కార్యకర్తల ముందే.. మీడియా సాక్షిగా ఇరు పార్టీలకు చెందిన నేతలు మాటల యుద్దానికి దిగడం కూటమిలో కలవరం పుట్టిస్తోంది.శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు... బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బహిరంగ వేదికపైనే ఘర్షణకు దిగారు. గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణు కుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగం అంతా మీడియా కంటికి చిక్కడం, పలువురు సోషల్ మీడియాలో సైతం షేర్ చేయడంతో ఏపీ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.
గంటా శ్రీనివాసరావు ఫైర్ అవుతూ.. "నా నియోజకవర్గమైన భీమిలిలో నాకు తెలియకుండా ఫిలిం నగర్ క్లబ్ లీజ్ వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడమేమిటి? ఇలా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదు" అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే అందుకు విష్ణు కుమార్ రాజు స్పందిస్తూ.. "మీరు అందుబాటులో లేరు కాబట్టి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చాం" అంటూ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు.అయితే గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పదిహేనేళ్ళు కలిసే ఉంటాం అని చెబుతున్న అధినేతల మాటలకు ప్రస్తుతం జరుగుతున్న వివాదాలు బ్రేక్ వేస్తున్నాయని కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ తరహా సంఘటనలతో కార్యకర్తల మధ్య గందరగోళం నెలకొంటుందని అంటున్నారు. దీంతో కూటమి నేతల మధ్య ఐక్యత వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యనేతల మధ్యే సమన్వయం లేకపోతే భవిష్యత్తులో పరిస్థితి ఏంటని చర్చ జరుగుతోంది.
సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఈ తరహా ఘటనలపై ఫోకస్ పెట్టాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# ఒక్క ట్వీట్ తో బాంబ్ పేల్చిన వర్మ అంత చిన్నచూపా..

**పిఠాపురం:**గతేడాది జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 175 స్థానాల్లో.. 164 చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక పిఠాపురంలో పవన్ కల్యాణ్ రికార్డు విజయం సాధించారు. ఏకంగా 51 వేల మెజారిటీతో విజయం సాధించారు. పిఠాపురం ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు పవన్ కల్యాణ్.అయితే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కల్యాణ్ పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తానని మాటిచ్చారు. అన్న మాటకు కట్టుబడి తాజాగా పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. అయితే ఈ కార్యక్రమంలో పవన్ వెంట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా ఉన్నారు. పవన్ కల్యాణ్ కోసమే వర్మ.. తన పిఠాపురం సీటును త్యాగం చేసిన విషయం తెలిసిందే. అయితే కూటమి అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ నెరవేరలేదన్న విషయం తెలిసిందే.ఇక పిఠాపురం పర్యటనలో పవన్‌తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు వర్మ. అయితే ఈ కార్యక్రమంలో వర్మకు అవమానం జరిగిందని.. అతడిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఒక వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మెషీన్లు, రైతులకు వ్యవసాయ సామాగ్రి పంపిణీ చేశారు. అయితే టీడీపీ నేత వర్మ అక్కడకు వస్తున్న క్రమంలో పోలీసులు వీఐపీలకు అనుమతి లేదంటూ ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, వర్మ మధ్య స్వల్పంగా వాగ్వాదం జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.అయితే ఇదే వర్మ.. తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో స్పందించారు. 'రాష్ట్రంలో ఇంకా అధికా రంలోనే ఉందన్న



భ్రమలో ఓ జిల్లా పోలీస్ అధికారి.. తెలుగుదేశం పార్టీ జెండా అంటే అంత చిన్న చూపా.. అయినా క్రమశిక్షణతో భరిస్తున్నాం' అంటూ వర్మ ట్వీట్ చేశారు. ఈ మేరకు పోలీసులపై వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ వీడియోపై నెట్టింట ట్రోల్స్ నడుస్తున్నాయి. పవన్ కల్యాణ్ కావాలనే వర్మను ఆపారని కామెంట్స్ చేస్తున్నారు.నువ్వు ఎమ్మెల్యే కాదు, వార్డ్ మెంబర్ కాదు, సర్పంచ్ కాదు, వచ్చే ఎలక్షన్స్ లో పవన్ కళ్యాణ్ కు ఎలా క్యాంపెయిన్ చేయాలో ప్లాన్ చేసుకో అని ఒకతను కామెంట్ చేశాడు. ఇంత అవమానిస్తున్నా ఎలా బ్రో అని మరొకరు కామెంట్స్ పెడుతున్నారు. మీ పార్టీలో అన్నాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో




**కల్వకుర్తి: ఏప్రిల్ 26**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన ద్వారం వద్ద హ్యూమానిటీ సొసైటీ ఆధ్వర్యంలో నూతన చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం,తహసీల్దార్ ఇబ్రహీం,ఎంపీడీఓ వెంకట్రాములు,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ లు కలిసి ప్రారంభించారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు.తదనంతరం దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు%ఔ%కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లు అనిత,రాఘవేందర్,గిర్దావర్ రవూఫ్,టీఎన్జీఓ యూనిట్ అధ్యక్షులు సురేష్,కార్యదర్శి ప్రమోద్,సొసైటీ స్థాపకులు సభ్యులు రమేష్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్యాయత్నం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: ఏప్రిల్ 26,**
బెజ్జూర్ మండలంలోని పాతగెర్రే గ్రామానికి చెందిన పెందం కరుణాకర్ (42) శనివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్ యయత్నా నికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం కరుణాకర్ గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ప్రతిరోజు కు టుంబ సభ్యులతో గొడవపడేవాడని, తరచూ కొట్టేవాడని తెలిపారు. కరుణాకర్ కి ఇద్దరు భార్యలు నలుగురు కొడుకులు ఉన్నారు. రోజు లాగే శనివారం రోజున మద్యం తాగి వచ్చి భార్య లను చితకబాది మద్యం మత్తులోపురుగుల మం దు సేవించగా అపస్మారక స్థితిలో ఉన్న కరుణాకర్ ని గమనించిన స్థానికులు మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జూర్ ఎస్సై కొట్టే ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హెగ్డోలి లో 19 వ శివనామ సప్తహా కార్యక్రమం లో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత ప్రవచన కార్యక్రమం

**పోతంగల్: ఏప్రిల్ 26,** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామం 18 వ శివనామ సప్తహ కార్యక్రమం శుక్రవారం రోజున రాత్రి ప్రవచన కార్యక్రమంలో భాగంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి వారిని ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రవచన కార్యక్రమంలో మాటా డుతూ:- ఎవరైతే ఆకలికి తట్టుకుంటారో,ఎవరికైతే ఓపిక ఉంటాదో వారు భగవత్ ధ్యానం చేస్తా రు. భగవంతునికి ధ్యానం ఎవరైతే చేస్తారో వారికి పుణ్యం లభిస్తుంది.
తల్లితండ్రులతో ప్రే మతో ఉండండి. వారికీ పిడేకేడంత అన్నం పెట్టండి.అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం విత రణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో హెగ్డోలి గ్రామస్తులు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామ భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

### మద్నూర్ లో వైభవంగా

# గోరోభా కాకా పుణ్యతిథి ఉత్సవం



**మద్నూర్: ఏప్రిల్ 26, :**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో శనివారం సంత్ గోరోభా కాకా కుంబార్ పుణ్యతిథి కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్కారీ సాంప్రదాయ మరాఠీ భజన, కీర్తన కార్యక్రమం చేపట్టారు. పండరీపూరం విఠలేశ్వర భక్తులు గోరోభా కాకా జీవిత చరిత్ర గురించి భజనల రూపంలో వివరించారు. హరతీ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాంచాళ్ గోపాల్, కుమ్మరి కులస్థులు పెద్దలు మిద్దింటి గంగారం, జలరాం, దత్తు, విజయ్, గంగాధర్, విఠల్, హన్మండ్లు, ఈరేశం తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు



**కల్వకుర్తి: ఏప్రిల్ 26** పహాల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన భరతమాత ముద్దు బిడ్డలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ పాకిస్తాన్ మూర్ధబాద్, హిందూస్తాన్ జిందాబాద్ అని నినాదాలు ఇస్తూ పట్టణం లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద
బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపుతూ..అలాగే రెండు నిమీషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మా సత్యం, పాక్స్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు కుడుముల మనోహర్ రెడ్డి, గోవర్ధన్, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్, కౌన్సిలర్ మధు, షాహిద్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలంలో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**గుర్రంపోడు:ఏప్రిల్ 26 :**తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం,తానేదార్ పల్లి గ్రామాలలో నాగార్జునసాగర్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మువ్వా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి డిజిటల్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తన ఉనికిని చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు షేక్ జమీల్, నాయకులు ఉడుతూరి నరసింహారెడ్డి,మంద తిరుపతయ్య,కంచర్ల వెంకన్న, కుంచకూరి శ్రీనివాస్,కర్నే రమణారెడ్డి,కట్ట యాదగిరి,బొల్లం ఎల్లేష్,పెరిక యాదయ్య,పోలె వెంకన్న,పోలె శ్రీనివాస్,పోలె ఎల్లమ్మ,పోలె ఎల్లయ్య,కట్ట పార్వతమ్మ,మంద సంజీవరెడ్డి, ఆలంపల్లి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**వరంగల్ జిల్లా: ఏప్రిల్. 26.** : వరంగల్ కర్మాబాద్ 32 వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోటలో కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కార్పొరేటర్ పల్లం పద్మా- రవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో డివిజన్లోని కాంగ్రెస్ కార్యకర్తలు,అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శోభన్ బాబు, రతన్, రాఘవరెడ్డి, మంతెన శోభ, జుబేదా లక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా భూభారతి చట్టం రైతుల అవగాహన సదస్సు



**గుర్రంపోడు : ఏప్రిల్ 26,**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన తెలంగాణ భూభారతి చట్టం 2025 పై రైతుల అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల భూ దాహంతో, ధన దాహంతో ఈ రాష్ట్రాన్ని పురిటిలోనే దోచుకునే బిఆర్ఎస్ అరాచక పాలన అనంతరం రాష్ట్ర ప్రజల దీవెనలతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేయబడుతుందని అన్నారు. ధరణితో బాధపడ్డ రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టం తీసుకొచ్చారన్నారు. ఇక భూమిపై భయాలు లేని భద్రత హక్కుల భరోసా రైతన్నకు అందించడమే లక్ష్యం అన్నారు. పేదల కన్నీటిని తుడిచేందుకు భూభారతిని తీసుకొచ్చాం అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందువల్లనే రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. సాగు యోగ్యమైన భూములను రైతులకు డి ఫారెస్ట్ పట్టాల రూపంలో అందించారు. అదేవిధంగా అనేక గ్రామాలలో పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను కూడా ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో ఆ రైతులు తమ హక్కులను కోల్పోయారని గుర్తు చేశారు. ఆ తర్వాత వాటికి తిరిగి ఆన్లైన్లో చేర్చడానికి ప్రయత్నించగా ధరణి తప్పులను సరిచేసి నిజమైన రైతులకు న్యాయం చేసే అవకాశం ధరణిలో లేని కారణంగా గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు తిరగని కార్యాలయం లేదు, మొక్కని నాయకుడు గాని ,అధికారి గాని లేదు, అయినా వాళ్ళ భూ సమస్యకు పరిష్కారం దొరకలేదు అని అన్నారు. కావున భూభారతి చట్టం వందేళ్ల వరకు భూ సమస్యలు లేకుండా చేస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా నరకం అనుభవించారని, కార్యాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారని ,అధికారులు కూడా నిస్సహాలుగా ఉండిపోయారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పేద రైతుల కన్నీళ్లను తుడుచాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని రూపొందించామని, గతం లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని అన్నారు. రూ.8లక్షల కోట్లు అప్పులు చేశారని వారు చేసిన బాకీలకు అసలు, వడ్డీలు, కడుతూనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు 500 బోనసు, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాప్ ద్వారా పేదలకు సన్న బియ్యం, పెద్ద ఎత్తున ఉద్యోగుల భర్తీ, ఉద్యోగులకు ఒకటో తారీకు న జీతాలు చెల్లింపులు, ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. వెనుకబడిన వర్గాలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించాలని ఉద్దేశంతో బీసీ కులగలను చేపట్టి 42% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభలో ఆమోదించుకున్నామని, అలాగే ఎస్సీ వర్గీకరణ చేసి తెలంగాణ భారత దేశంలో రోల్ మోడల్ నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆంక్షలు నెరవేర్చడం జరిగిందని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే కాదు, ఆరోగ్యం, ఆత్మగౌరం కాపాడాలని సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్, మండల తాసిల్దార్ ఫరుద్దీన్, ఎంపీడీవో, ఆర్ ఐ, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, మాజీ ఎంపీపీలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి ,విజయేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యం లో ఉన్న పెన్షనర్లను రోడ్డు మీదకు దయచేసి తీసుకురావద్దు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 26**
కొద్ది రోజుల క్రితం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్డ్ ఉద్యోగులకు పిఆర్ ఇచ్చేటప్పుడు వి ఆర్ బెనిఫిట్ వచ్చేవి అవి పెరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్ల చేతుల్లోకి తీసుకునేలా ఇటీవల బడ్జెట్ లో క్లాజు లో చట్టం చేసింది. ఈ చట్టం వలన ఆర్థికపరమైన నష్టం లేకుండా సవరణ చేయాలని వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లను వీధుల్లోకి లాగ వద్దని కోరారు. రేపు 14 15వ తేదీలలో ఢిల్లీలో అఖిలభారత పెన్షనర్స్ తో తీర్మానం తీసుకురావడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ అంతా పాల్గొని తదుపరి కార్యాచరణ చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో చొరవ చూపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మన్యం జిల్లా ప్రెసిడెంట్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డి. జి .ప్రసాదరావు, ఇతర ముఖ్య సభ్యులు బి. ధనుంజయరావు, జి నారాయణరావు, డి హరినాధరావు, డీ.అప్పారావు, సిహెచ్ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొని తమ ఆక్రోశం వెల్లడించారు.

## యోగా మాస్టర్ రవి ఆద్వర్యంలో పాక్ ఉగ్రదాడి వ్యతిరేక నిరసన ర్యాలీ




**గన్ఫౌండ్రి : ఏప్రిల్ 26,:**భారత దేశంలోనీ జమ్మూ కాశ్మీర్ లో పహల్గం ప్రాంతంలో 22ఏప్రిల్ 2025 తేదీన జరిగిన పాకిస్తాన్ ఉగ్ర దాడి నీ వ్యతిరేకిస్తూ ఈ రోజు అనగా శనివారం (26ఏప్రిల్ 2025) యోగా మాస్టర్ యూనివర్సల్ రవి ఆద్వర్యంలో నిజాం కాలేజ్ ఎదురుగా ఉన్న బాబూ జగ్జీవన్ రాం సర్కిల్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా మాస్టర్ యూనివర్సల్ రవి మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై విరుచుకుపడిన ఉగ్ర వాద సంస్థలు వారిని అమానుషంగా , అన్యాయంగా చంపిన వారిని ప్రస్తుత ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని , చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించి మరియు భగవంతున్ని ప్రార్థించడం జరిగింది. ఈ నిరసన ర్యాలీ లో యోగా విద్యార్థినీ విద్యార్థులు , వారి తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్ హిందువులపై జరిగిన ఉగ్రదాడికి అమరులైన కుటుంబాలకు తండావాసుల ప్రగాఢ సంతాపం



**చెన్నారావుపేట: 26 ఏప్రిల్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఖాదర్ పేట గ్రామ శివారు సూర్యాపేట తండాలో డీలర్ రఘు, మాజీ సర్పంచ్ ధరావత్ కిషన్ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహాల్గా%శీ% ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపు తున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నా తీవ్రవాదుల దుషర్యను తండావాసులు ఖండించారు.ఉగ్రవాద దాడి ఘటనపై తండా ప్రజలు రోడ్డుపై జాతీయ జెండాలతో నిరసన తెలిపి ప్రగాడ సానుభూతి వ్యక్తంజేశారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకొని శిక్షించాలని తండావాసులు అన్నారు. అక్కడ పోలీసులు భద్రత దళాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం తండాప్రజలు మరణించిన వారి కుటుంబాలకు ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోతిలాల్, స్వామి, రవి, దేవేందర్, కళ్యాణ్, వెంకటేష్, చంటి, కిషన్, బాలు, తుల్చా రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.


## ఉట్స్ సారంగపల్లి జిపి లో 19ఇండ్లు అర్హులు గా గుర్తించిన ఇందిరమ్మ కమిటీ జాబితను అనర్హులుగా ప్రకటించాలని గ్రామస్తుల ఆరోపణ




**బెజ్జూర్:ఏప్రిల్ 26**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం ఉట్స్ సారంగపల్లి కార్యదర్శి ఇండ్ల సర్వే కరెక్ట్ చేయలేదని,చాలా మంది పేర్లు గ్రామసభలో చదివి వినిపించగా గ్రామస్తుల పేర్లు లేవని తప్పుల నడక సర్వే లు జరిపి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు అనర్హులకు చెందుతు న్నాయని, క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ కమిటీఅర్హులుగా గుర్తించి పరిశీలన చేయడం విడ్డురంగా ఉందని, రాజకీయంగా పలుకుబడి, ఉన్నవారికి, వారికి అనుకూలంగా ఉన్నవారి పేర్లు నమోదు చేసిపై అధికారులకు నివేదిక ఇస్తున్నారని గ్రామస్తులు అధికారులపై, ఇందిరమ్మ కమిటీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసారు, గ్రామసభగ్రామస్తులకు తెలియకుండా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేసారని,19మంది ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో 4గురు మాత్రమే అర్హులుగా ఉన్నారని మిగతావన్ని అనర్హులే,, నిరుపేదలకు, అనాధ లకు, వికలాంగులకు, తెలంగాణ ఉద్యమకారులకు,మొదట ప్రాధాన్యం ఇవ్వాలని, కార్యదర్శి ధర్మయ్య సర్వే తప్పిదం వల్లే నష్టపోయినసలుగుపల్లి వికలాంగురాలు జనగాం దుర్గుబాయ్ అర్హులైనఎంపిక జాబితాలో పేరులేదని, తనకు ఎలాంటి ఇల్లు సరిగా లేదని గోడలు, పలిగి, తడకలు, తాడపత్రి చుట్టూ కట్టి ఉన్నాయని ఇద్దరు వికలాంగుల మని, జాబితాలో అనర్హుల పేర్లున్నాయని ఆరోపించారు. తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని వికలాంగురాలు జనగాం దుర్గుబాయ్ కోరారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

**ఝహన్మకొండ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు**



**ఉమ్మడి వరంగల్ జిల్లా**
హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయ ని, ఆ జాబితాను రద్దు చేయాలని గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గుంపుల రణధీర్ రెడ్డి శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు పిర్యాదు చేశారు. సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులం గ్రామ పంచాయతీలో కార్యదర్శి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకొని 20 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి తీర్మానంపై కమిటీ సభ్యులను సంతకాలు చేశామని తెలిపారు. ఇటీవల తనకు తెలియకుండా రెండవసారి 24 మంది లబ్ధి దారులతో కూడిన మరో జాబితాను ఎంపీడీఓ కు సమర్పించారని తెలిపారు. రెండవ జాబితాలో తన సంతకాన్ని మరొక్కరు ఫోర్జరీ చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. లబ్ధి దారులను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ జాబితాను రద్దు పరచాలని రణధీర్ రెడ్డి పిర్యాదులో పేర్కొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో చిత్రం విశ్వనాథం గెలుపు



**నేరేడుచర్ల :**ఏప్రిల్ 25 శుక్రవారం జరిగిన సూర్యాపేట జిల్లా హుజూర్న గర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నేరేడుచర్లకు చెందిన ప్రముఖ న్యాయవాది చిత్రం విశ్వనాథ్ తమ సమీప ప్రత్యర్థి సీనియర్ న్యాయవాది కొణతం శ్రీనివాసరెడ్డి పై 49 ఓట్లతో చరిత్రాత్మక విజయం సాధించారు.అదేవిధంగా భార్ సోసియే షన్ అధ్యక్షులుగా సామల రామిరెడ్డి ఉపాధ్యక్షులు గా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చనగాని యాదగిరి, జాయింట్ సెక్రటరీగా, కొట్టు సురేష్. గేమ్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా గొల్ల గోపు నవీన్, ట్రెజరర్ గా వి. జి. కె .మూర్తి. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మరో ఐదుగురు సభ్యులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి శ్రీ చిత్రం విశ్వనాథ్ నేరేడుచర్లలో స్థానికంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి గారికి మరియు హుజూర్నగర్ కోర్టు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ,అభినందనలు తెలియజేశారు.

# మరణించిన ప్రాన్సిస్ పోప్ కి శ్రద్ధాంజలి

**కొలంబో నర్సింగ్ కాలేజి డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్**



**ఉమ్మడి వరంగల్ జిల్లా** హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా నగర్‌లో ఉన్న ఫాదర్ కొలం బో నర్సింగ్ కాలేజిలో గత మూడు రోజుల క్రితం మరణించిన రోమన్ కథోలి క అత్యున్నత జగద్గురువు ఫ్రాన్సిస్ పోప్ కి శనివారం శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా నర్సింగ్ కాలేజి డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఫ్రాన్సిస్ పోప్ గొప్ప మానవత విలువలు గల వ్యక్తి అని, ప్రజల కోసం ఎపుడు పరితపిస్తూ మానవ సేవే మాధవ సేవా తన పరమావధిగా జీవిస్తూ, తన జీవితంలో మతం అంటే మానవత్వం అని చాటి చెప్పిన వ్యక్తి అని వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ ఆధ్యాత్మిక శ్రద్ధాంజలి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆంథోనీ లూర్ధు మేరీ, బోధన సిబ్బంది సుష్మిత, ప్రవలిక, రమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో అవినాష్ ఆధ్వర్యంలో తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్

**తిరుపతి జిల్లా.:**తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టడు సమీపంలోని గిరిజన భవన్ లో తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు దేశం పార్టీ తిరుపతి నగర పాల పార్టీ అధ్యక్షులు శంకర్ నారాయణ (చిన్న బాబు), డి ఎస్ డి ఓ సయ్యద్, తెలుగుదేశం పార్టీ మండల ట్రెజరర్ హేమ, టైక్వాండో కోచ్ బాలకృష్ణన్, చంద్ర గిరి భారతీయ జనతా పార్టీ నాయకులు డి.వి.రమణ హాజరవడం జరుగుతుంది. కార్యక్ర మంలో భాగంగా వారు మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాల్సిన అవసరం




ఎంతైనా ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో పిల్లలు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కు దోహదం పడు తుందని వారు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు ప్రమోషన్ బెల్ట్ ఇవ్వడం జరిగింది. చివరి గా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారిని సన్మానించి మెమెంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో క్రీడాకారులు, టైక్వాండో కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# భూ సమస్యల పరిష్కారానికే భూ ఆధార్

**భారతి అవగాహన సదస్సు**
**భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం**
**జిల్లా కలెక్టర్ మను చౌదరి**






**కొండపాక/కుక్కునూరు పల్లి మండల్:** భూ సమస్యలను తక్షణ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం 2025 అన్ని వర్గాలకు అనుకూలంగా రూపొందించిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం కుంకునూర్ పల్లి,కొండపాక మండల కేంద్రంలలోని రైతు వేదికలలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో భూ సమస్యలతో ప్రజలు ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ మేధావులతో, ప్రజలతో చర్చించి చట్టాన్ని రూపొందించరాని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామాలు, వారసత్వ భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లు, అక్రమ భూకబ్జా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూముల హద్దులను ఖచ్చితం గా నిర్ధారించేందుకు భూ దార్ కార్డ్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. దీనివల్ల భూ ఆక్రమణలను అడ్డుకోగలమన్నారు.ఈ చట్టం ప్రకారం అధికారుల నిర్ణయాలపై అప్పీల్ చేసుకునే వెసులు బాటును కల్పించామని, ఇప్పుడు రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. గతంలో ధరణి వ్యవస్థలో ఉన్న పరిమితులను అధిగమించామని చెప్పారు.గ్రామ స్థాయిలో పట్టాదారు రికార్డులు, రైతు డాక్యుమెంట్లు సులభంగా పొందే విధంగా ఈ చట్టం ద్వారా నూతన విధానాలు తీసుకొచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బట్ట పరశురాములు,మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బాలల పై జరుగుతున్న లైంగిక దోపిడీని నిరోధించడానికి మత పెద్దల పాత్ర ముఖ్యం

**బిషప్ జన్ను ఇర్మియా**



**ఉమ్మడి వరంగల్ :** ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో వరంగల్ లోని పైడిపల్లి గ్రామం నందు కల్వరి బైబిల్ చర్చి లో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన వరంగల్ త్రినగర పరిధిలోని క్రైస్తవ పాస్టర్స్ కు కమ్యూనిటీ పెద్దలకు మరియు టీచర్స్ కు బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడీని నిరోధించడంలో మత పెద్దల పాత్ర అనే అంశం పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు హాజరైన బిషప్ జన్ను ఇర్మియ మాట్లా డుతూ ప్రస్తుతం బాలల హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలను అనేక రకాలుగా లైంగిక దోపిడీలకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ రూపంలో గురి చేయడం జరుగుతుందని దీన్ని నిర్మూలించడం కొరకు ప్రజల్లో తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కలిగించాలని ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్నట్టయితే వారిని చేరదీసి సరైన చర్యలు తీసుకోవాలని ఒకవేళ పిల్లల హక్కులకు భంగం కలిగిన బాలలపై లైంగిక దాడులకు ఎవరైనా ప్రయత్నం చేసిన అటువంటి సమస్యలను గుర్తించి చైల్డ్ లైన్ 1098 లేదా పోలీసు 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడీలు నిరోధించడంలో క్రైస్తవ మత పెద్దలకు పాస్టర్లకు సామాజిక బాధ్యత ఉందని పాస్టర్ కే నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ యం. అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, పాస్టర్ల సహవాసం బాధ్యులు జూపాక యాకోబ్, ఎర్రోళ్ల ప్రభాకర్, స్థానిక పాస్టర్ ఏ.రవి పాల్, దామెర శ్యామ్, వరంగల్ మూడో డివిజన్ నుండి సుమారు 80 మంది దైవ సేవకులు, పాస్టర్లు నాయకులు సువార్తికులు పాల్గొనడం జరిగింది.

# ఎండ తాపానికి అల్లాడుతున్న ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

**వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**పాలక వీడు :**ఎండ తాపానికి అల్లాడుతున్న వ్యవసాయ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని దేవ్లా తండా లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా ఉన్న ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను,మజ్జిగ ప్యాకెట్, మంచినీళ్లను అందుబాటు లో ఉంచాల్సి ఉండగా కూలీలకు ఎలాంటి సౌకర్యం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ఆయన దుయ్య బట్టారు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వడదెబ్బతో మృతిచెంది ఉన్నారని అయినప్పటికీ ప్రభుత్వ అధికారులకు ఏమి పట్టడం లేదని ఉపాధి కూలీల ప్రాణాలు గడ్డిపోచతో సమానంగా చూస్తున్నారని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉపాధి కూలీల పట్ల వారి ఆరోగ్యం పట్ల వారి జీవిత భద్రత పట్ల ఎలాంటి బాధ్యత లేనట్టుగానే ప్రవర్తిస్తున్నారని పొట్టకూటి కోసం ఎర్రటి ఎండల్లో కూలీ పని చేస్తున్న వయోవృద్ధులను వికలాంగుల గర్భవతులను వారి బాధలను ప్రభుత్వం పట్టించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల కక్ష సాధింపు ధోరణి అవలం బిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి కూలీలకు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అనారోగ్యం పాలన పడ్డ వారికి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం పాలక వీడు మండల అధ్యక్షులు గొట్టే నాగయ్య, ఉపాధి కూలీలు సత్యం, శ్రీనివాస్ సత్యనారాయణ, పి వెంకటేశ్వర్లు, కే అంజయ్య గొట్టే సైదులు, మరియమ్మ, వెంకటమ్మ పద్మ పాల్గొన్నారు

# త్వరలో టి డబ్ల్యూ జే రాష్ట్ర మహాసభలు

**టిడబ్ల్యూజెప రాష్ట్ర అధ్యక్షులు**
**బానోతు వెంకట్ నాయక్**



**ఉమ్మడి వరంగల్ :**
శనివారం కాకతీయ హెూటల్ లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్త సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హుస్సేన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ త్వరలో రాష్ట్ర మహాసభలు జరుగుతుందని రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలలో గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలని వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలని ఇప్పుడిప్పుడే మీడియా రంగం వైపు వస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతని ఇవ్వాలని కోరారు. హరిత కాకతీయ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేసి రానున్న రోజుల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐటీడీఏ ద్వారా ప్రతి గిరిజన జర్నలిస్టులకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెనుకబడిన ప్రతి గిరిజన జర్నలిస్టుకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్. రాష్ట్ర కోశాధికారి తేజావత్ బీముడు నాయక్. క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ ఏకాంబరం మహిళా విభాగం కన్వీనర్ భూక్య సునీత నాయక్ కళ్యాణి లావుడియా రాజు నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్ ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న సునీల్ నాయక్ సుధాకర్ నాయక్ కురుస చంటి చిరంజీవి జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ నరసింహ భూక్యా మంగీలాల్ నరసింహ అజ్మీర వెంకటేష్ భూక్య మోహన్ నాయక్ లకావత్ సుమన్ నాయక్ బానోత్ రామన్న నాయక్, భూక్యా శ్రావణ్ నాయక్, ఇస్లావత్ నరేష్, దేవేందర్ రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు యాకుబ్ నాయక్, ప్రమోద్ నాయక్, బోడ శ్రీను, సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం**
**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు**
**చేసేవారు పోలీస్ వారికి సమాచారం**
**అందించండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




**కొత్తగూడెం జిల్లా:**
వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచి దన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకో వడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలి కలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీవెంకటేశ్వర స్వామివారికి చక్రస్నానం....





**భీమవరం :** భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సంప్రదాయ బద్ధంగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, మహా పూర్ణాహుతి, ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. వందలాది మంది భక్తులు చక్రస్నానం చేశారు. అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, అర్చకులు శ్రీనివాస చార్యులు, మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపిడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, మామిడిశెట్టి జయ కుమార్, కట్టా లక్ష్మణ స్వామి, ప్రగధ సుబ్బారావు పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# గణితశాస్త్రంతో మేధస్సుకు పదును....



**భీమవరం :** గణిత శాస్త్రం తోనే మేధస్సుకు పదును అని, కష్టతరంగా ఉన్న అర్థం చేసుకుంటే చాలా సులభంగా సాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ శ్రీనివాస రామానుజన్ అవార్డు గ్రహీత రేపాక వెంకన్న బాబు అన్నారు. భీమవరం సర్ సివి రామన్ స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 85వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకన్న బాబు మాట్లాడుతూ ప్రపంచ గణిత శాస్త్రవేత్తలకు దీటుగా మన భారతదేశ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ నిలిచారని అన్నారు. ప్రతి రంగానికి ప్రతి అంశానికి గణితం ఎంతో అవసర మన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల సరిత, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులు ఆసక్తి చూపితే జీవితం కూడా ఒక లెక్క ప్రకారం క్రమశిక్షణతో నడుస్తుందని అన్నారు. అనం తరం వెంకన్న బాబు ను సత్కరించారు. కార్యక్రమంలో కే పార్వతి, శైలజ, దుర్గాదేవి, సూర్జహాన్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.ఽ

# గోపాలపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు



**గోపాలపురం**
గోపాలపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల పదవ తరగతి పాసైన విద్యార్థులు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో చేరాలని మండల విద్యాశాఖ అధికారులు జి.శ్రీనివాసరావు రావు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఎన్నో సౌకర్యాలు ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, మంచి పోషక విలువలు కలిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం విశాలమైన తరగతుగదులు గుణాత్మక విద్య అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన జరుగుతుందని అన్నారు.

# నాకు రక్షణ కల్పించండి



**అనంతగిరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గిరిజనులు భూమి ఈటోర్ వెంచర్ యాజమాని బి నాగేష్ కబ్జా బాధితులు అనంతగిరి తాసిల్దార్ సబ్ ఇన్ స్పెక్టర్ కి ఫిర్యాదు, బాధితులు మామిడి రాధామ్మ మాట్లాడుతూ ఈటోర్ వెంచర్ యాజమని బి నాగేష్ వారి అనుచరులు మేము పూర్వం నుంచి నేను సాగులో ఉన్న సరియపల్లి రెవెన్యూ సర్వే నెంబరు 69/5 గల భూమి శుక్రవారం మేము లేని సమయంలో మూడు జేసిబి పెట్టి నేను వేసిన అరటి తోటలు ధ్వంసం చేసి నా పట్టా భూమి కబ్జా చేశారు. అంతేకాకుండా ఇనుప కంచె సిమెంట్ స్తంభాలు కూడా ధ్వంసం చేశారు.నా భూమి కబ్జా చేసిన బి నాగేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని నా భూమి కి నాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఇలా తయారు చేసే పెరుగుతో ప్రాణాలు తీసే వ్యాధి.. వారికే ఎక్కువ డేంజర్

పాలతో ఎన్నో రకాల ఉత్పత్తులను తయారు చేస్తుంటారు. వీటిలో పెరుగు నుంచి ఐస్ క్రీం వరకు ఎన్నో రకాలున్నాయి. అయితే, సహజంగా పెరుగును తీసుకునే బదులుగా కొంతమంది యోగర్ట్ ను వాడుతుంటారు. కొన్ని రకాల వంటల్లో కూడా దీన్ని వాడతారు. అయితే, పెరగును యోగర్ట్ గా మార్చడంలో జరిగే ప్రక్రియ అత్యంత ప్రమాదకరమైన వ్యాధిని కలిగిస్తుందని తాజా పరిశోధనల్లో తేలింది పెరుగును చాలా కాలంగా గట్ ఆరోగ్యానికి ఒక అద్భుతమైన ఆహారంగా భావిస్తున్నారు. ఇది జీర్ణ సంబంధిత సమస్యల నుండి రోగనిరోధక శక్తిని పెంచడం వరకు అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది. లాక్టోస్ ఇన్ టోలరెన్స్, మలబద్ధకం, విరేచనాలు ప్రేగుల వాపు వంటి సమస్యలకు ఇది సహజమైన నివారణగా ఉపయోగపడుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. పెరుగును యోగర్ట్ గా తయారు చేసేందుకు అందులోని కొవ్వు శాతాన్ని తగ్గించేస్తుంటారు. ఇందులో ఉండే కొన్ని రసాయనాలు, ముఖ్యంగా ఎమల్సిఫైయర్లు, గట్‌లో మంటను రేకెత్తించి పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పెరుగుకు యోగర్ట్‌కు మధ్య తేడా..పెరుగు సంగతి మనకు తెలిసిందే. కాచిన పాలు చల్లారాక కాస్త పెరుగు వేస్తే కొన్ని గంటల్లో పాలు మొత్తం పెరుగు అయిపోతాయి. ఇందుకు కారణం పెరుగులో ఉండే బ్యాక్టీరియా. ఆ బ్యాక్టీరియా పాలను తినేసి.. పెరుగుగా మార్చేస్తుంది. కొంతమంది నిమ్మరసం, వెనిగర్ వంటివి కూడా వేసి.. పెరుగుగా మార్చుతారు. యోగర్ట్ అనేది మరో రకం.దీన్ని మన ఇళ్లలో తయారుచెయ్యలేం. అంటే దీని తయారీలో కృత్రిమ యాసిడ్స్ కలుపుతారు. అంటే ఇది కృత్రిమ ప్రక్రియ ద్వారా తయారయ్యేదని అనుకోవచ్చు.పెరుగు తింటే కలిగే లాభాలు..సాధారణంగా పెరుగు ప్రోబయోటిక్స్‌తో నిండి ఉంటుంది, ఇవి గట్‌లోని సూక్ష్మజీవుల సమతుల్యతను మెరుగుపరుస్తాయి. దీనిలోని లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచడంలో మరియు లాక్టోస్ అసహనం ఉన్నవారికి సహాయపడుతుంది.

# చేబ్రోలు ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఉంగుటూరు:-**శనివారం ఉంగుటూరు మండలం చోబ్రోలు లో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి పరిశీలించారు. ఇసుక స్టాక్ పాయింట్ లో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా స్టాక్ పాయింట్ వద్ద ఫెన్సింగ్ వేయించి కట్టుదిట్టమైన ఏర్పాటు,వాహనాల రాకపోకలకు ముఖ ద్వారం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద స్థానిక తహశీల్దారు, రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు.జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఇసుకు స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చేబ్రోలు స్టాక్ యార్డ్ కు తాడిపూడి నుంచి ఇసుకను రవాణా చేయడం జరుగుతుందన్నారు.ఈ నేపద్యంలో ఇసుక రీచ్ నుండి ఏలూరు జిల్లాలోని ఇసుక నిల్వ కేంద్రాల వద్దకు రవాణా, నిల్వ చేసి నిల్వ కేంద్రం నుండి రవాణా వాహనాల్లో లోడ్ చేయుట కొరకు లాటరీ పద్ధతిన ఏజెన్సీని నియమించేందుకు ధరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. అనంతరం చేబ్రోలు గ్రామంలో పారిశుధ్య మెరుగుకు తీసుకోవల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్ రాంధే లక్ష్మిసునీతతో కలెక్టర్ సమీక్షించారు.ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి రీసైక్లింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం చేబ్రోలు లోఇసుక స్టాక్ యార్డ్ ఏర్పాటు నేపద్యంలో సమీపంలోని టైల్స్ పరిశ్రమ వద్ద రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దారు పి. రఘుకుమార్, ఉన్నారు.

# కుండ.. చల్లగుండ.. పేదవాడి ఫ్రిజ్ కు సీజనొచ్చింది

**కుండలో నీటిని తాగడానికి మొగ్గు చూపుతున్న ప్రజలు**
**అమ్మకానికి సిద్ధంగా మట్టి కుండలు**



**ప్యాపిలి:** పేదోడి ఫ్రిజ్ కు సీజనొచ్చింది. కుండలో నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక ప్రపంచంలో మట్టి పాత్రల వినియోగం కనుమరు గవుతున్నా మంచి నీటి కుండలకు మాత్రం నానాటికీ డిమాండ్ పెరుగుతూనే ఉంది. దీంతో మండలంలో కుండల అమ్మకాలు ఊపు అందుకున్నాయి. వేసవిలో పేదల నుంచి ధనికుల వరకూ అందరూ కుండలోని నీటిని తాగడానికి మొగ్గు చూపుతుంటారు. తక్కువ ఖర్చు, సహజ సిద్ధమైన కూలింగ్, కుండలోని నీటిని తాగితే కలిగే గొప్ప అనుభూతి ఇవన్నీ ప్రజలను కుండలవైపు మారేలా చేస్తున్నాయి. పెరుగుతున్న వేసవి తాపం రోజు రోజుకూ పెరుగుతోంది. ఎండ వేడికి శరీరంలోని నీరు చెమట. రూపంలో బయటకు పోతోంది. దీంతో వేసవిలో దాహార్తి ఎక్కువగా ఉంటుంది. చల్లని నీటిని తాగడానికి రోడ్డు మీదుగా పోయేటప్పుడు ఎక్కడ కుండలు కొనుక్కుని ఇంటికి తీసుకువెళ్లి కుండ నీటి ఆస్వాదిస్తూ తాగుతుంటారు. దీంతో పేదవాడి ఫ్రిజ్ గా పిలిచే మట్టి కుండలకు డిమాండ్ బాగా పెరిగింది. పూర్వీకులు అన్ని ఆహార పదార్థాలు మట్టి పాత్రల్లోనే వండుకుని తినేవారు. కాలానుగుణంగా మట్టి పాత్రలు కనుమరుగయ్యాయి. ఇంట్లో ఫ్రిజ్ ఉన్నా కేవలం వేసవిలో మాత్రం చల్లటి మంచినీటి కోసం మట్టి కుండలను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.

**దయనీయంగా కుమ్మరుల జీవితాలు:**
మట్టి పాత్రల వాడకం తగ్గటంతో వాటిని తయారు చేసే కుమ్మర వృత్తిదారుల పరిస్థితి దయనీయంగా మారింది. మట్టి పాత్రలను వాడేవాడు లేక, చేసిన పాత్రలు అమ్ముడుపోక బతుకు భారంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.కుమ్మరి కుటుంబాలు గతంలో ఈ వృత్తి తోనే జీవనంగా సాగించేవారు. ఆదాయం లేకపోవడంతో క్రమంగా ఈ వృత్తిని వదిలి వేరే పనులకు వెళ్లిపోయారు. ప్రస్తుతం పలు కుటుంబాలు మాత్రమే కుమ్మరి వృత్తిని సాగిస్తు న్నామని పేర్కొంటున్నారు. మంచినీటి కుండలు అమ్మి కొంత వరకూ బతుకు బండి నెట్టుకొస్తున్నామని పలువురు దీనగాథ చెబుతున్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ఆరోగ్యం కోసం తిరిగి ప్రజలు క్రమంగా మట్టి పాత్రల వాడకం మొదలు పెడతారని తిరిగి పూర్వ వైభవం తిరిగి. వస్తుందని ఆశిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ముందు ముందు ఎండలు ముదిరే కొలది కుండల అమ్మకాలు ఎక్కువగా ఉంటాయని వారు ఆశిస్తున్నారు.

# కాశ్మీర్లో ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులర్పిస్తున్నాం

**కాశ్మీర్ లో ఉన్న ఉగ్రవాదుల వలె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉగ్రవాదులు ఉన్నారు**
**ఆర్యవైశ్య చైర్మన్ దుండి రాకేష్**



**విజయవాడ, ప్రతినిధి :** విజయవాడ నగరంలో జగన్ అండ్ కంపెనీకి చెందిన మాజీ ఎంపీ కేసినేని నాని ట్విట్టర్ వేదిక గా తమ తీవ్రవాదాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగకూడదన్న లక్ష్యంతో అలజడి సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ట్విట్టర్లో పోస్టులు పెడుతున్నారు. రాష్ట్రంలో జగన్ అండ్ కంపెనీ తీవ్రవాదులు వలె ప్రవర్తిస్తున్నారు. శనివారం ఉదయం భవానీ పురం కార్యాలయంలో మీడియాతో ఆర్యవైశ్య చైర్మన్ దుండి రాకేష్ మాట్లాడుతూ. అప్పుల పాలెం రాష్ట్రంలో అభివృద్ధి కోసం అనేక నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంటుంది. గత ప్రభుత్వంలో లారీ ఇసుక లక్ష రూపాయలు ఉన్నప్పుడు మాట్లాడిన కేసినేని నాని వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడ్డారు వాటిపై కూడా మాట్లాడని చేసిన నాని ఇసుక విషయమై బహిరంగ చర్చకు రండి కూటమి ప్రభుత్వంలో ఉచిత ఇసుక అందజేస్తుంది పై యాష్ విషయంలో ఏపీ జెన్కో టెండర్లు వేసింది రాజకీయాలకు దూరంగా ఉంటానన్న నాని ఇప్పుడు ఏ పార్టీ తరపున మాట్లాడుతున్నాడు చెప్పాలి. ప్రజల మనోభావాలు దెబ్బతిని విధంగా ట్విట్టర్ పోస్టులు పెడుతున్నారు. నోటిఫికేషన్ వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు గతంలో కూడా కేశినేని నాని గ్రూపు రాజకీయాలే చేశాడు. కోటమీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు. ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్తారు ఈ కార్యక్రమం లో 41 డివిజన్ ప్రెసిడెంట్ పత్తి నాగేశ్వరరావు, మైనార్టీ నాయకులు పతఉల్లా, మైనార్టీ మహిళ నాయకురాలు ఆశ, 42వ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజు శివజి, తదితరి నాయకులు పాల్గొన్నారు

# వాటర్ ట్యాంక్‌లో నీటిని కూడా కూల్ చేయొచ్చా.. ఈ టిప్స్‌తో సాధ్యమే..

వేసవిలో తీవ్రమైన వేడి కారణంగా రూఫ్‌టాప్ వాటర్ ట్యాంక్‌లలో నీరు వేడెక్కడం సాధారణ సమస్య. కానీ, ఈ వేడి నీరు స్నానం, వంట, లేదా ఇతర గృహ అవసరాలకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కొన్నిసార్లు ట్యాప్ తిప్పిన వెంటనే చేయి కాలిపోయే రేంజ్ లో ఈ ట్యాంక్ నీళ్లు వేడెక్కిపోతుంటాయి. అయితే, కొన్ని సాధారణ, సమర్థవంతమైన చిట్కాల ద్వారా ట్యాంక్‌లోని నీటిని కూడా చల్లగా ఉంచవచ్చు, తద్వారా తీవ్రమైన వేడిలో కూడా సౌకర్యవంతమైన నీటిని ఉపయోగించవచ్చు. వాటర్ ట్యాంక్‌ను చల్లగా ఉంచడానికి సింపుల్ చిట్కాలను తెలుసుకుందాం.
రూఫ్‌టాప్ వాటర్ ట్యాంక్‌లు సాధారణంగా సూర్యకాంతికి నేరుగా గురవుతాయి, ఇది నీటి ఉష్ణోగ్రతను 40-50°Cవరకు పెంచుతుంది ట్యాంక్ రంగు, మెటీరియల్, ఇన్సులేషన్ లేకపోవడం వంటి అంశాలు వేడిని గ్రహించడాన్ని వేగవంతం చేస్తాయి. ఉదాహరణకు, నలుపు లేదా ముదురు రంగు ట్యాంక్‌లు త్వరగా వేడెక్కుతాయి, అయితే తక్కువ ఇన్సులేషన్ ఉన్న ట్యాంక్‌లు వేడిని లోపల నిలుపుకుంటాయి. అదనంగా, నీటి సరఫరా తక్కువగా ఉండటం లేదా ట్యాంక్‌లో నీరు స్తబ్దంగా ఉండటం కూడా ఉష్ణోగ్రత పెరగడానికి దోహదపడుతుంది.ఈ కారణాలను అర్థం చేసుకోవడం ద్వారా సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చు.
వాటర్ ట్యాంక్‌ను చల్లగా ఉంచే చిట్కాలు

1. ట్యాంక్‌ను తెల్లని పెయింట్‌తో కవర్ చేయండి
తెల్లని రంగు సూర్యకాంతిని పరావర్తనం చేస్తుంది, ఇది ట్యాంక్ వేడెక్కడాన్ని తగ్గిస్తుంది. ట్యాంక్ బయటి ఉపరితలంపై హీట్-రెసిస్టెంట్ తెల్లని పెయింట్ లేదా రిఫ్లెక్టివ్ కోటింగ్ వేయడం ద్వారా నీటి ఉష్ణోగ్రతను 5-10°C వరకు తగ్గించవచ్చు. ఈ పద్ధతి సరసమైనది మరియు సులభంగా అమలు చేయదగినది. పెయింట్ నీటి నాణ్యతను ప్రభావితం చేయకుండా ఆహార-గ్రేడ్ లేదా నాన్-టాక్సిక్ రకాన్ని ఎంచుకోండి.
2. ఇన్సులేషన్ కవర్‌లను ఉపయోగించండి
ట్యాంక్ చుట్టూ థర్మల్ ఇన్సులేషన్ కవర్ లేదా ఫోమ్ షీట్‌లను ఉపయోగించడం వేడి బదిలీని తగ్గిస్తుంది. మార్కెట్‌లో ట్యాంక్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఇన్సులేషన్ జాకెట్‌లు అందుబాటులో ఉన్నాయి, ఇవి UV రెసిస్టెంట్ మరియు వాతావరణ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ కవర్‌లు ట్యాంక్‌లోని నీటిని చల్లగా ఉంచడంతో పాటు, శీతాకాలంలో నీటిని అతిగా చల్లబడకుండా కాపాడతాయి.
3. షేడ్ నిర్మాణం ఏర్పాటు చేయండి
ట్యాంక్‌ను సూర్యకాంతి నుండి రక్షించడానికి షేడ్ నిర్మాణం లేదా టార్పాలిన్ కవర్‌ను ఏర్పాటు చేయండి. ఇది ఫైబర్ షీట్, లోహ షెడ్, లేదా సాధారణ గొడుగు రకం కవర్ కావచ్చు. షేడ్ నిర్మాణం ట్యాంక్‌కు 1-2 అడుగుల దూరంలో ఉండేలా చూసుకోండి, తద్వారా గాలి ప్రవాహం అడ్డుకోబడదు. ఈ పద్ధతి ట్యాంక్ ఉష్ణోగ్రతను గణనీయంగా తగ్గిస్తుంది మరియు నీటిని చల్లగా ఉంచుతుంది.
4. తెల్లని రిఫ్లెక్టివ్ షీట్‌లను ఉపయోగించండి
ట్యాంక్ చుట్టూ తెల్లని రిఫ్లెక్టివ్ షీట్‌లు లేదా అల్యూమినియం ఫాయిల్ షీట్‌లను అమర్చడం వేడిని పరావర్తనం చేయడంలో సహాయపడుతుంది. ఈ షీట్‌లు సూర్యకాంతిని తిరిగి పంపడం ద్వారా ట్యాంక్ వేడెక్కడాన్ని తగ్గిస్తాయి. షీట్‌లను జాగ్రత్తగా బిగించి, గాలి లేదా వర్షం వల్ల దెబ్బతినకుండా నిర్ధారించుకోండి. ఈ పద్ధతి తక్కువ ఖర్చుతో కూడినది మరియు తాత్కాలిక పరిష్కారంగా బాగా పనిచేస్తుంది.
5. ట్యాంక్‌ను ఎత్తైన స్థానంలో ఉంచండి
ట్యాంక్‌ను నేరుగా రూఫ్ ఉపరితలంపై ఉంచడం వల్ల అది అదనపు వేడిని గ్రహిస్తుంది. ట్యాంక్‌ను 1-2 అడుగుల ఎత్తులో స్టాండ్ పై ఉంచడం ద్వారా గాలి ప్రవాహం మెరుగవుతుంది మరియు రూఫ్ నుండి వచ్చే వేడి తగ్గుతుంది. స్టాండ్ బలంగా మరియు తుప్పు నిరోధకంగా ఉండేలా చూసుకోండి, ఇది ట్యాంక్ భద్రతను నిర్ధారిస్తుంది.
6. తక్కువ సామర్థ్యం గల ట్యాంక్‌ను ఎంచుకోండి
పెద్ద ట్యాంక్‌లలో నీరు ఎక్కువ కాలం స్తబ్దంగా ఉండటం వల్ల అది వేడెక్కే అవకాశం ఉంది.గృహ అవసరాలకు సరిపడా చిన్న లేదా మధ్యస్థ సామర్థ్యంగల ట్యాంక్‌ను ఎంచుకోండి,తద్వారా నీరు తరచూ రీఫిల్ అవుతూ చల్లగా ఉంటుంది. ఉదాహరణకు, 4-5మందికుటుంబానికి500-1000లీటర్లట్యాంక్ సరిపోతుంది
7. ట్యాంక్ లోపల కూలింగ్ పదార్థాలను ఉపయోగించండి
ట్యాంక్ లోపల ఫ్లోటింగ్ థర్మల్ ఇన్సులేషన్ బాల్స్ లేదా ఇతర కూలింగ్ పదార్థాలను ఉంచడం నీటి ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది.ఈ పదార్థాలు నీటి ఉపరితలంపై తేలుతూ వేడిని గ్రహించకుండా నిరోధిస్తాయి.ఈ పద్ధతి ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ, నీటి నాణ్యతను ప్రభావితం చేయని పదార్థాలను ఎంచుకోవడం ముఖ్యం.

# పేరుకుపోయిన ఐస్‌ని అలాగే వదిలేస్తున్నారా.. మీ ఫ్రిడ్జ్‌కు ఎంత డేంజరో.. ఈ టిప్స్ తో వెంటనే క్లియర్ చేయండి

ఫ్రీజర్‌లో అధికంగా ఐస్ ఏర్పడటం ఒక సాధారణ సమస్య. ఇది గృహిణులకు తలనొప్పిగా మారుతుంది. ఈ ఐస్ వల్ల ఫ్రీజర్ సామర్థ్యం తగ్గడమే కాకుండా, విద్యుత్ వినియోగం కూడా పెరుగుతుంది. అంతేకాకుండా, ఆహార పదార్థాలు సరిగా నిల్వ ఉండకపోవచ్చు, మరియు ఫ్రీజర్‌లో దుర్వాసన వంటి సమస్యలు తలెత్తవచ్చు. ఫ్రీజర్‌లో మంచు ఏర్పడకుండా నివారించడానికి సులభమైన చిట్కాలను, దీర్ఘకాలిక పరిష్కారాలను తెలుసు కుందాం. ఇవి మీ ఫ్రీజర్‌ను సమర్థవంతంగా శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి.ఫ్రీజర్‌లో ఐస్ ఏర్పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. తలుపు తరచూ తెరవడం లేదా సరిగా మూయకపోవడం వల్ల వాతావరణంలోని తేమ లోపలికి చేరి ఐస్ లా మారుతుంది. ఫ్రీజర్‌లో వేడి ఆహార పదార్థాలను నిల్వ చేయడం కూడా తేమను పెంచి ఐస్ ఏర్పడటానికి దారితీస్తుంది. డోర్ సీల్ (రబ్బర్ గాస్కెట్) దెబ్బతినడం లేదా ఫ్రీజర్ టెంపరేచర్ సెట్టింగ్ సరిగా లేకపోవడం కూడా ఐస్ ఏర్ప డటానికి కారణమవుతుంది. ఈ కారణాలను అర్థం చేసుకోవడం ద్వారా సమస్యను సమర్థవంతంగా నివారిం చవచ్చు.
1. వేడి ఆహార పదార్థాలను నిల్వ చేయవద్దు ఫ్రీజర్‌లో వేడి ఆహార పదార్థాలను ఉంచడం వల్ల తేమ విడుదలవుతుంది, ఇది ఐస్ గా మారుతుంది. ఆహారాన్ని గది ఉష్ణోగ్రతకు చల్లబరచిన తర్వాత మాత్రమే ఫ్రీజర్‌లో నిల్వ చేయండి. ఉదాహరణకు, వండిన ఆహారం లేదా వేడి పాలను నేరుగా ఫ్రీజర్‌లో ఉంచకుండా, ముందుగా చల్లబడేలా చూసుకోండి.
2. తలుపు సరిగా మూయండి
ఫ్రీజర్ తలుపు సరిగా మూయబడకపోతే, బయటి తేమ లోపలికి చేరి ఐస్ఏర్పడుతుంది. ప్రతి ఉపయోగం తర్వాత తలుపు గట్టిగా మూసినట్లు నిర్ధారించుకోండి. డోర్ సీల్ (రబ్బర్ గాస్కెట్) శుభ్రంగా మరియు దెబ్బతినకుండా ఉందని తనిఖీ చేయండి. ఒక కాగితాన్ని తలుపు మరియు ఫ్రీజర్ మధ్య ఉంచి, తలుపు మూసినప్పుడు కాగితం సులభంగా జారిపోతే, సీల్ దెబ్బతిని ఉండవచ్చు మరియు దానిని రిపేర్ చేయడం లేదా మార్చడం అవసరం.
3. ఆహారాన్ని గాలి చొరబడని కంటైనర్లలో నిల్వ చేయండిఆహార పదార్థాలను ఓపెన్ కవర్లలో లేదా సరిగా మూసివేయని సంచులలో నిల్వ చేయడం వల్ల తేమ విడుదలవుతుంది, ఇది ఐస్ ఏర్పడటానికి కారణమవుతుంది.

# కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అండదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా



తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణే ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే డోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్దంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

# ఆత్మరక్షణలో పాక్ నేతలు





- సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల
- తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు

**ఇస్లమాబాద్,ఏప్రిల్26:** పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝులకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదిలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ధర్మరక్షణ మన శ్వాస కావాలి!
## ( ఆధ్యాత్మికం చింతన)

**తిరుమల,ఏప్రిల్26:** ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్ధిల్లుతుంది.సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడ వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది.

# పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి



- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన

**ఇస్లామాబాద్,ఏప్రిల్26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల

**• సన్నాహాల్లో మూవీ బృందం**




ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్ పనులు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం. అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం

ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిపిస్తు న్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంతమంది తప్పుగా అర్థం



చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు. మా గురించి ఇష్టం వచ్చిన కామెంట్స్ చేశారు. సోషల్‌మీడియాలో నా పోస్టులకు ఆమె గురించి కామెంట్స్ పెట్టేవారు. ఆ సమయంలో నేను ఎంతో బాధపడ్డా. ఆ షో తర్వాత ఆమె ఎవరో కూడా నాకు తెలియదని ఆయన వెల్లడించారు. ఇండస్ట్రీలో ఒక ప్రముఖ కొరియోగ్రాఫర్‌తో తనకు పడదని వచ్చిన వార్తలపై మాట్లాడుతూ.. అందులో నిజం లేదన్నారు. అందరితోనూ తనకు సత్సంబం ధాలు ఉన్నాయని చెప్పారు. మేమంతా మంచిగానే ఉంటాం. కలిసినప్పుడు మాట్లాడుకుంటాం. మేము సరదాగా మాట్లాడు కుంటు న్న ఫొటోలు కూడా చాలా సంద ర్భాల్లో బయటకు వచ్చాయి. కాక పోతే, బయటవాళ్లు మాత్రం మా మధ్య ఏవో గొడవలు ఉన్న ట్లు- మాట్లాడు కుంటున్నారంతే‘ అని శేఖర్ మాస్టర్ స్పష్టతనిచ్చారు.



# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

**- థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై**

అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ ‘మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్‘ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్‌ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. ’పుష్ప 2’ రిలీజ్ సందర్భంగా ’పుష్ప’ పేరుతో ఉన్న టీ-షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. ’నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు‘ అని బన్నీ పేర్కొన్నారు. ‘లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ ’కింగ్‌డమ్’లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.

# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ

**• సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం**

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



# అమ్మానాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

**• నటి శృతిహాసన్ మనోగతం**



తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను‘ అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి ’కూలీ’ సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు. నాగార్జున, ఉపేంద్ర తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

# రామ్ చరణ్ మైనపు విగ్రహం లాంచ్‌కి టైమ్ ఫిక్స్.. ఎక్కడ అంటే..!



చిరంజీవి తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒక్కో మెట్టు ఎక్కుతూ గ్లోబల్ స్టార్‌గా మారాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో రామ్ చరణ్ క్రేజ్ మరింతగా పెరిగింది. ఇప్పుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమా చేస్తున్నాడు చెర్రీ. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బడా విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. ఇందుకు కారణం ఇటీవల పెద్ది గ్లింప్స్ రిలీజ్ కాగా, ఈ టీజర్ మూవీపై భారీ అంచనాలు పెంచింది. గ్లింప్స్ లో ప్రతి షాట్ కూడా అభిమానుల మనసులని ఎంతగానో ఆకట్టుకుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861